పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

N 24 NEWS | AWJA NEWS | MEDIA TODAY

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 146 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 27-8-2026 పేజీలు 12 వేల 5/-

## నేపాల్‌లో వరదలు..

**98కి చేరిన మృతుల సంఖ్య..**



**న్యూఢిల్లీ, ఆగస్టు 26 :మీడియా టుడే**
నేపాల్‌లో బుధవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో మెరుపు వరదలు వచ్చాయి. ఉధృతంగా ప్రవహించిన భోటేకోశీ నది నువాకోట్, ధాడింగ్ జిల్లాల్లో బీభత్సం సృష్టించింది. వందల మంది జనం వరద నీటిలో కొట్టుకుపోయారు. వరదల్లో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 98కి చేరింది. 400 మంది ఆచూకీ ఇంకా లభించలేదు. గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. 400 మందిలో 133 మంది భారతీయులు ఉన్నట్లు తెలుస్తోంది. నేపాల్, టిబెట్ సరిహద్దుల్లో సంభవించిన మెరుపు వరదల్లో ఈషా ఫౌండేషన్‌కు చెందిన 77 మంది యాత్రికులు, ముగ్గురు వాలంటీర్లు గల్లంతయ్యారు. కైలాస మానససరోవర యాత్ర ముగించుకుని తిరిగి వస్తుండగా, చైనా-నేపాల్ సరిహద్దుల్లోని గైరాంగ్ వద్ద ఉన్న ఇమ్మిగ్రేషన్ కార్యాలయంపై వరద ముంచెత్తడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈషా ఫౌండేషన్ ద్వారా 21 గ్రూపులుగా వెళ్లిన వారిలో 495 మంది సురక్షితంగా వెనక్కి వచ్చారని ఆధ్యాత్మిక గురువు సద్గురు జగ్గీ వాసుదేవ్ తెలిపారు. మిగిలిన వారిలో 743 మంది టిబెట్‌లో.. 148 మంది నేపాల్‌లోని ఇతర ప్రాంతాల్లో సురక్షితంగా ఉన్నారని వెల్లడించారు. స్వయంగా ఆ ప్రాంతంలోనే ఉంటూ.. ఈషా ఫౌండేషన్ బృందాలు, స్థానిక అధికారులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టారు.

## తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు కార్యాచరణ సిద్ధం


- గ్లోబల్ సమ్మిట్ 2.0 ఏర్పాట్లపై సమీక్ష - పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేక ప్రణాళిక
- ప్రజాభవన్‌లో వార్ రూమ్ ఏర్పాటు - రోజువారీ పర్యవేక్షణకు ఆదేశాలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఆగస్టు 26: మీడియా టుడే**
డిసెంబర్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 విజయవంతానికి పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో జరిగిన కేబినెట్ సబ్-కమిటీ సమావేశంలో సమ్మిట్ ఏర్పాట్లు, పెట్టుబడుల ఆకర్షణకు చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా సమీక్షించారు. సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రానికి భారీ స్థాయిలో దేశీయ, విదేశీ పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించారు. సమ్మిట్ నిర్వహణ కోసం ప్రజాభవన్‌లో ప్రత్యేక వార్ రూమ్ ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. అలాగే నిపుణులు, ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి బాధ్యతలను స్పష్టంగా విభజించాలని ఆదేశించారు. ప్రతి కమిటీ నిర్దేశించిన గడువులోపు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత తెలంగాణ రైజింగ్ సమ్మిట్ సందర్భంగా కుదిరిన అవగాహన ఒప్పందాల పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. పెట్టుబడిదారులతో కొనసాగుతున్న ప్రాజెక్టుల స్థితిగతులను పరిశీలించి, అమలులో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృత రోడ్‌షోలు నిర్వహించి తెలంగాణ పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి పరిచయం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రముఖ పారిశ్రామికవేత్తలు, బహుళజాతి సంస్థలు, పెట్టుబడిదారులకు ఆహ్వానాలు పంపే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు అత్యంత అనుకూల గమ్యస్థానంగా నిలపడం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమ్మిట్ ఏర్పాట్ల పురోగతిపై రోజువారీ సమీక్షలు నిర్వహించి, ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణకు ఈ సమ్మిట్ కీలక వేదికగా నిలవనుందని ఆయన పేర్కొన్నారు.

## భారత్ ధర్మశాల కాదు..

**దేశ భద్రతపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు..**



**న్యూఢిల్లీ, ఆగస్టు 26 :మీడియా టుడే**
2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌గా ఎదగాలంటే దేశ అంతర్గత భద్రత మరింత బలోపేతం కావాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. అక్రమ చొరబాట్లు, ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సైబర్ ముప్పులు వంటి సవాళ్లను ముందుగానే గుర్తించి అడ్డుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇంటెలిజెన్స్ బ్యూరో నిర్వహించిన నేషనల్ సెక్యూరిటీ స్ట్రాటజీ కాన్ఫరెన్స్ ముగింపు సమావేశంలో అమిత్ షా పాల్గొన్నారు ఆ సమావేశంలో అమిత్ షా భవిష్యత్ భద్రతా వ్యూహంపై కీలక సూచనలు చేశారు. వచ్చే 15-20 ఏళ్లలో దేశ భద్రతను ప్రభావితం చేసే పరిణామాలను ఇప్పటి నుంచే అంచనా వేసి వ్యూహాలను రూపొందించాలని భద్రతా, నిఘా సంస్థలను కోరారు. అక్రమ వలసదారుల అంశంపై అమిత్ షా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'ఈ దేశం ధర్మశాల కాదు. ఈ దేశంలో నివసించే హక్కు కేవలం ఈ దేశ పౌరులకు మాత్రమే ఉంటుంది' అని అన్నారు. అక్రమ చొరబాట్లు దేశ భద్రతతో పాటు ఆర్థిక స్థిరత్వం, జనాభా సమతుల్యతకు కూడా ముప్పుగా మారే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు భద్రతా వ్యవస్థలు అక్రమ చొరబాట్లను ముందుగానే గుర్తించి అడ్డుకోవాలని సూచించారు. దేశంలోని భూ సరిహద్దుల భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్రం చర్యలు చేపట్టిందని హోంమంత్రి తెలిపారు. గత ఎనిమిది నెలల్లో సరిహద్దుల్లో ఉన్న అన్ని రాష్ట్రాలతో కేంద్రం చర్చలు జరిపిందని, నాలుగు స్తంభాల సరిహద్దు భద్రతా వ్యవస్థను రూపొందించినట్లు చెప్పారు. తక్కువ సమయంలో భారత్‌ను అక్రమ చొరబాట్ల నుంచి విముక్తి చేయడమే లక్ష్యమని అమిత్ షా పేర్కొన్నారు.

## అభివృద్ధి అంశాలపైనే భట్టితో భేటీ

- కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నానన్న ఎమ్మెల్యే
- పార్టీ బలోపేతమే తన లక్ష్యమని స్పష్టం
- రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ధ్యేయమన్న వ్యాఖ్య

**హైదరాబాద్, ఆగస్టు 26: మీడియా టుడే**
తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో జరిగిన భేటీపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రిని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, నియోజకవర్గ అభివృద్ధి, నిధుల కేటాయింపులు, ప్రజా సమస్యల పరిష్కారంపైనే చర్చ జరిగినట్లు తెలిపారు. ఈ భేటీకి రాజకీయ ప్రాధాన్యత లేదని, అభివృద్ధి కార్యక్రమాల కోసమే సమావేశమైనట్లు పేర్కొన్నారు. తాను కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్న సీనియర్ నాయకుడినని రాజగోపాల్ రెడ్డి అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా వ్యతిరేకించిన విషయాన్ని గుర్తు చేశారు. 2018 ఎన్నికల్లో అనేక మంది సీనియర్ నాయకులు ఓటమి పాలైనప్పటికీ మునుగోడు ప్రజలు తనకు అండగా నిలిచారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం, కార్యకర్తల ప్రయోజనాల కోసమే తన వ్యాఖ్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. వ్యక్తిగత విమర్శలు చేయడం తన ఉద్దేశం కాదన్నారు. ఎన్నికల సమయంలో కొత్తగా పార్టీలో చేరిన వారికి అవకాశాలు కల్పించినప్పటికీ, పార్టీని నమ్ముకుని పనిచేసిన కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత నాయకత్వంపై ఉందని అభిప్రాయపడ్డారు. మంత్రి కొండా సురేఖకు సంబంధించిన వివాదంపై స్పందించిన రాజగోపాల్ రెడ్డి, ఈ విషయంలో పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయమే అంతిమమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పందించారని, క్రమశిక్షణ సంఘం కూడా సంబంధిత అంశాలపై నివేదిక సమర్పించినట్లు తెలిపారు. పార్టీ నిర్ణయాలను గౌరవిస్తానని



స్పష్టం చేశారు. తనపై విమర్శలు చేస్తున్న వారు ముందుగా ఆత్మపరిశీలన చేసుకోవాలని రాజగోపాల్ రెడ్డి సూచించారు. తాను ఎప్పటికీ పార్టీ క్రమశిక్షణను పాటిస్తానని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానని చెప్పారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని రాజగోపాల్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చూడాలన్నదే తమ ఆశయమని, ఆ దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలంతా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.

## కేంద్రంలో మార్పులు!

**వచ్చే నెల తొలి వారంలో క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ**

**70 ఏళ్లు దాటిన వారిని తప్పించి, యువతకు అవకాశం!**

**ఉమ్మడి ఏపీ మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి గవర్నర్ పదవి?**

**న్యూఢిల్లీ, ఆగస్టు 28 మీడియా టుడే**
ప్రధాని మోదీ సెప్టెంబరు 1వ తేదీన విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఏ రోజైనా కేంద్రంలో మార్పులు చోటు చేసుకుంటాయని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. శుక్రవారం మోదీ ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌ల పర్యటన ప్రారంభవుతుంది. ఆయన తిరిగి వచ్చిన అనంతరం అధికార యంత్రాంగంలో మార్పులతోపాటు గవర్నర్ల బదిలీలు, కొత్త నియామకాలు, కేంద్రమంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ, బీజేపీ పార్లమెంటరీ బోర్డు నియామకం జరుగుతుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, బీజేపీ నేత నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి గవర్నర్ పదవి లభించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పార్టీ పార్లమెంటరీ బోర్డులో సభ్యత్వం ఇవ్వవచ్చని తెలుస్తోంది. కాగా మోదీ ప్రభుత్వంలో 69 మంది మంత్రులుండగా,




రాజ్యాంగం ప్రకారం మరో 12 మందిని నియమించుకునేందుకు అవకాశం ఉంది. ఇదిలా ఉండగా, 70 ఏళ్ల వయసు దాటిన 12 మందికిపైగా క్యాబినెట్, సహాయమంత్రులను తప్పించి యువతకు అవకాశం కల్పించాలని ప్రధాని మోదీ భావిస్తున్నట్లు సమాచారం.

## సుస్మితను ప్రశ్నించే హక్కు మాకు లేదు: కొండా మురళి



**హైదరాబాద్, ఆగస్టు 26: మీడియా టుడే**
సుస్మిత చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో తాను ఎలాంటి చర్చ చేయలేదని కాంగ్రెస్ నేత కొండా మురళి స్పష్టం చేశారు. సుస్మితకు స్వతంత్రంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని తెలిపారు. ఆమె వ్యాఖ్యలపై ప్రశ్నించే హక్కు తమకు లేదన్నారు. సుస్మిత తనకు నచ్చినట్లు తాను ఉంటుందని, ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయని కొండా మురళి పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతమని అన్నారు. 'మా బిడ్డ చేసిన వ్యాఖ్యలతో మాకేం సంబంధం?' అని వ్యాఖ్యానించారు. కమిటీకి చెప్పాల్సిన విషయాలన్నీ ఇప్పటికే వివరించామని తెలిపారు. తాను కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని కొండా మురళి స్పష్టం చేశారు. కాగా, వరంగల్ జిల్లా పరకాలలో కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్‌రెడ్డి హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆమె విమర్శించారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని ప్రశ్నిస్తూ.. తనకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్రంగా పోటీ చేస్తానని ప్రకటించారు. సుస్మిత వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమెపై చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలిపింది. అలాగే సుస్మిత వ్యాఖ్యలపై ఆమె తల్లి కొండా సురేఖను వివరణ కోరాలని పీసీసీ నిర్ణయించింది. అయితే, సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని కొండా సురేఖ స్పష్టం చేశారు.

## ఒలింపిక్స్- 2026కు సిద్ధమవుతున్న తెలంగాణ: సీఎం రేవంత్




హైదరాబాద్, ఆగస్టు 26: మీడియా టుడే

ఒలింపిక్స్- 2026కు తెలంగాణ సిద్ధమవుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ ఒలింపిక్స్‌కు అథ్లెట్లను సిద్ధం చేయడమే లక్ష్యమని అన్నారు. ప్రపంచ స్థాయి క్రీడా ప్రతిభకు తెలంగాణ వేదిక అవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ -ఖచీూఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణ క్రీడాకారులకు ప్రపంచస్థాయి శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. స్పోర్ట్స్ సైన్స్, హైపెర్ఫార్మెన్స్‌పై భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు వివరించారు. కొరియా స్పోర్ట్స్ ఎక్సలెన్స్‌ను తెలంగాణకు తెస్తామన్నారు. యువ క్రీడాకారులకు కొత్త అవకాశాలు కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

## కంటైనర్‌ను ఢీకొన్న బస్సు.. ఆరుగురు మృతి

- సూర్యాపేట జిల్లాలో తెల్లవారుజామున ఘోర ప్రమాదం
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం - ఇరవై మందికి తీవ్ర గాయాలు - హైదరాబాద్--ఏలూరు బస్సుకు విషాదం



**సూర్యాపేట, ఆగస్టు 26 మీడియా టుడే**
సూర్యాపేట జిల్లాలో బుధవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు మృతి చెందగా, మరో 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. కోదాడ మండలం దొరకుంట శివారులో జాతీయ రహదారిపై నిలిపి ఉంచిన కంటైనర్ లారీని ప్రైవేటు ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి ఏలూరుకు 42 మంది ప్రయాణికులతో బయలుదేరిన ప్రైవేటు బస్సు దొరకుంట సమీపానికి చేరుకున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. రహదారిపై ఆగి ఉన్న కంటైనర్ లారీని డ్రైవర్ గమనించకపోవడంతో వేగంగా వెళ్లి ఢీకొట్టినట్లు ప్రాథమిక సమాచారం. ప్రమాదం తీవ్రతకు బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది.ప్రమాద సమయంలో ఎక్కువ మంది ప్రయాణికులు నిద్రలో ఉండటంతో ఒక్కసారిగా తీవ్ర విషాదం నెలకొంది. మృతుల్లో ముగ్గురు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నట్లు అధికారులు గుర్తించగా, మరో వ్యక్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. మృతుల గుర్తింపునకు పోలీసులు చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అత్యవసర సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడిన వారిని అంబులెన్స్‌లలో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని వైద్య వర్గాలు తెలిపాయి.ప్రమాదంలో బస్సులో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసేందుకు సహాయక బృందాలు తీవ్రంగా శ్రమించాయి. ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడగా, పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ నిర్లక్ష్యమా, కంటైనర్ నిలిపివేతలో నిబంధనల ఉల్లంఘన జరిగిందా అనే కోణాల్లో విచారణ కొనసాగుతోంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

# గణేష్ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, IPS.**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 26:** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసు అధికారులతో సమన్వయ సమావేశాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించారు. సెప్టెంబర్ 14 నుంచి 25వ తేదీ వరకు 12 రోజుల పాటు జరగనున్న గణేష్ ఉత్సవాలకు సంబంధించి గత ఏడాది ఏర్పాట్లు, ఎదురైన సమస్యలు, ఈ ఏడాది చేపట్టాల్సిన భద్రతా, మౌలిక వసతుల ఏర్పాట్లపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. గత ఏడాది సైబరాబాద్ పరిధిలో సుమారు 25,000 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో, ఈ ఏడాది కూడా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. ఈ సమావేశం లో పోలీస్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, హైడ్రా, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖ, జలమండలి, ఆర్టీసీ, టూరిజం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు, నిమజ్జన తేదీ వంటి వివరాలను నిర్వాహకులు ముందుగానే స్థానిక పోలీసులకు తెలియజేయాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే ప్రదేశాల్లో విగ్రహాలు, మండపాలు ఏర్పాటు చేయరాదని తెలిపారు. ప్రతి గణేష్ మండపం వద్ద నిర్వాహకులు 24 గంటలు అందుబాటులో ఉండడంతో పాటు, అవసరమైన సీసీ కెమెరాలు, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాలను సురక్షితంగా, సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన భద్రతా, అత్యవసర సేవలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. నిమజ్జన మార్గాల్లో రోడ్ల మరమ్మతులు, అడ్డంకుల తొలగింపు, బ్యారికేడింగ్, లైటింగ్, పార్కింగ్, తాగునీరు వంటి ఏర్పాట్లతో పాటు అవసరమైన చోట సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రజలు, గణేష్ మండప నిర్వాహకులు పోలీసులకు, ఇతర ప్రభుత్వ శాఖలకు పూర్తి సహకారం అందించి గణేష్ ఉత్సవాలను సురక్షితంగా, విజయవంతంగా నిర్వహించాలని సీపీ కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన మాట్లాడుతూ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు జోన్లకు చెందిన అధికారులు, సంబంధిత విభాగాల సిబ్బంది సమావేశంలో పాల్గొని గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించినట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, విగ్రహాల ఊరేగింపు, నిమజ్జనం జరిగే మార్గాలను ముందుగానే పరిశీలించి, ఆయా మార్గాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేసి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రధానంగా రోడ్లపై గుంతల మరమ్మతులు, లైటింగ్, డ్రైనేజీ సిల్టింగ్, అవసరమైన చోట జనరేటర్ల ఏర్పాటు, ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు వంటి పనులను ప్రాధాన్యతగా చేపడతామని తెలిపారు. అలాగే, నిర్దేశిత ప్రాంతాల్లో తాత్కాలిక పారిశుద్ధ్య బృందాలను ఏర్పాటు చేసి పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ -- ట్రాఫిక్ సన్‌ప్రీత్ సింగ్, మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడతామని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిస్థితులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటారని చెప్పారు. భక్తుల రద్దీ, వాహనాల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చోట ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించి, ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపడతామని తెలిపారు. సంబంధిత శాఖలు ముందుగానే తమ ఏర్పాట్లను పూర్తి చేస్తే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవాలను సజావుగా నిర్వహించవచ్చని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ఇంద్రేశం, ఇస్నాపూర్‌తో పాటు జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల్లో గత ఏడాది గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను దృష్టిలో ఉంచుకుని, ఈ ఏడాది మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేస్తామని చెప్పారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాఘవ రెడ్డి మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అధికారులు ఉత్సవాల నిర్వహణ కోసం ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు. గతంలో ఎదురైన సమస్యలను పరిష్కరించి, ఈ ఏడాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు గతంలో ఎదురైన సమస్యలు, అవసరమైన ఏర్పాట్లను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై శాఖల వారీగా సమన్వయం చేసుకుని, సకాలంలో చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు వారి శాఖ తరపున చేసే ఏర్పాటును వివరించారు, అలాగే ఉత్సవ కమిటీ వారు చెప్పిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, జాయింట్ సీపీ ట్రాఫిక్ సన్‌ప్రీత్ సింగ్, సీఎంసీ కమిషనర్ సృజన, సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్, అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి సభ్యులు మహిపాల్ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి అధ్యక్షులు రాఘవ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి సెక్రటరీ శశిధర్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు రామరాజు, రమేష్, భాస్కర్, జీవన్ అదే విధంగా పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారత యువతలో పెరుగుతున్న అసంతృప్తి

**- పాలనా సంక్షోభానికి సంకేతం -సీతారాం ధూళిపాళ - వ్యవస్థాపక చైర్మన్ ది సిటిజన్స్ కౌన్సిల్**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 26:** దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలు ఇప్పుడు కేవలం విద్యా సమస్యలుగా కాకుండా విస్తృతమైన పాలనా మరియు రాజకీయ సంక్షోభంగా మారుతున్నాయి. పేపర్ లీకులు, పరీక్షల్లో అక్రమాలు, నిరుద్యోగం, నియామకాల్లో జాప్యం, పెరుగుతున్న విద్యా ఫీజులు, స్కాలర్‌షిప్‌లపై ఆందోళనలు, మౌలిక వసతుల లోపాలు–అన్నీ కలిసి ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయి. ఢిల్లీ నుంచి బీహార్, జార్ఖండ్, తెలంగాణ వరకు విద్యార్థులు, ఉద్యోగార్థులు ప్రతిభకు, పారదర్శకతకు, అందుబాటులో ఉన్న విద్యకు రక్షణ ఉందా అని ప్రశ్నిస్తున్నారు. పదేపదే వెలువడుతున్న "పేపర్ లీక్" ఆరోపణలు పరీక్షా వ్యవస్థలోనే కాకుండా పాలనా వ్యవస్థపై కూడా అనుమానాలను పెంచుతున్నాయి. తెలంగాణలో జి .ఓ . నెంబర్ . 97, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ౄౄా విధానం వంటి అంశాలు మరో కీలక ప్రశ్నను లేవనెత్తుతున్నాయి– విద్యా సంస్కరణలు నిజంగా యువతకు నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తాయా? లేక విద్యా భారాన్ని క్రమంగా విద్యార్థులపై, ప్రైవేట్ రంగంపైకి మళ్లిస్తాయాఇది కేవలం విద్యార్థుల సమస్య కాదునేటి విద్యార్థి రేపటి ఓటరు. విద్య, ఉద్యోగం, ఫీజులు, స్కాలర్‌షిప్‌లు, నియామకాలు, ప్రభుత్వ జవాబుదారీతనం వంటి అంశాలపై వారి ప్రత్యక్ష అనుభవమే వారి రాజకీయ ఆలోచనలను ప్రభావితం చేస్తోంది. అసలు ప్రమాదం ఆందోళన కాదు నమ్మకం కోల్పోవడంపరీక్షలు నిష్పక్షపాతంగా లేవని విద్యార్థులు భావిస్తే, విద్య తల్లిదండ్రులకు భారంగా మారితే, ఉద్యోగార్థులకు నియామకాలు అనిశ్చితంగా ఉంటే, శాంతియుత నిరసనలకు సంభాషణకు బదులు అణచివేత ఎదురైతే---ప్రజలకు ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం క్రమంగా క్షీణిస్తుంది. ప్రభుత్వాలు తక్షణమే చేయాల్సింది(1): పేపర్ లీకులు, పరీక్షల అక్రమాలపై జీరో టాలరెన్స్ విధానం. (2): స్వతంత్ర, పారదర్శక పరీక్షా పర్యవేక్షణ వ్యవస్థ. (3): ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సమయపాలనతో కూడిన నియామక క్యాలెండర్. (4): పరీక్షల వైఫల్యాల వల్ల నష్టపోయిన విద్యార్థులకు న్యాయమైన పరిహారం. (5): అందుబాటు ధరలో ప్రభుత్వ విద్య, స్కాలర్‌షిప్‌లు, ఫీజు సహాయం కొనసాగింపు. (6): ౄౄాలు, విద్యా విధానాల్లో మార్పులపై ప్రజా చర్చ, పారదర్శకత. (7): పాఠశాలలు, కళాశాలల మౌలిక వసతుల తక్షణ అభివృద్ధి. (8): విద్యార్థులు, యువతతో నిరంతర ప్రభుత్వ--యువత సంభాషణ వ్యవస్థ. (9): శాంతియుత నిరసనలను ప్రజాస్వామ్య పద్ధతిలో, సంయమనంతో నిర్వహించడం. భారత యువత ప్రభుత్వాలను ఏదో ఉచితంగా ఇవ్వమని అడగడం లేదు. వారు కోరేది న్యాయమైన పరీక్షలు, అందుబాటులో ఉండే విద్య, ఉపాధి అవకాశాలు, పారదర్శకత మరియు జవాబుదారీతనం. ఈ అసంతృప్తిని సాధారణ విద్యార్థి




ఆందోళనగా కొట్టిపారేయడం ప్రమాదకరం. ఇది రాబోయే పెద్ద రాజకీయ పరిణామాలకు ముందస్తు హెచ్చరిక. ప్రభుత్వాలు ఇప్పుడే వినాలి --- ఇప్పుడే సంస్కరించాలి --- యువత భవిష్యత్తును ఇప్పుడే భద్రపరచాలి.

## మహేశ్వరం నియోజకవర్గంలో
# SIR ఫేజ్-2 సవరణ కార్యక్రమం

**AYR గార్డెన్‌లో 542 మంది BLAలకు శిక్షణ**



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగష్టు 26 న్యూస్** మహేశ్వరం నియోజకవర్గంలో ూ×= ఫేజ్–2 సవరణ కార్యక్రమానికి సంబంధించి శిక్షణ కార్యక్రమం ూ‌ూ= గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం పరిధిలోని మొత్తం 542 మంది దీూూలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ూ×= ఇన్‌చార్జి, ఆర్యవైశ్య సంఘం ౧+ చైర్మన్ కాల్వ సుజాత, ౄజజ జనరల్ సెక్రటరీ జగదీష్, ౄజజ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, మాజీ ౄా చైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎలిమినేటి అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రశాంతి హిల్స్ డివిజన్--58కు చెందిన దీూూలు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సామిడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రశాంతి హిల్స్ డివిజన్--58లో ూ×= కార్యక్రమాన్ని సక్రమంగా, అంకితభావంతో నిర్వహించాలని దీూూలకు సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి ూ×= ప్రక్రియ విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# మల్లికార్జున నగర్‌లో ఘనంగా ఓనమ్ వేడుకలు



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగష్టు 26 న్యూస్ :** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జీహెచ్ఎంసీ బడంగ్‌పేట్ డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీలో నిర్వహించిన ఓనమ్ పండుగ వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కాలనీ వాసులతో కలిసి ఓనమ్ వేడుకల్లో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీ ప్రజలకు ఓనమ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయనివారుపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తురక కాశా కార్మికులను గుర్తించిన కాంగ్రెస్ పార్టీకి, సి.ఎం రేవంత్ రెడ్డి గారికి రుణపడి ఉంటాం



**నల్లగొండ రూరల్, నల్లగొండ జిల్లా బ్యూరో**
తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు తురక కాశ కార్మికులకు గుర్తించడం చాలా చాలా సంతోషంగా ఉన్నది గుర్తించినందుకు మరియు ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా తురక కాశ కార్మికులకు టోల్గేట్స్ అండ్ జనరేటర్ స్టోన్ కటింగ్ మిషన్ ప్రవేశపెట్టడం తురక కాశ కార్మికుల కోసం మనం గర్వపడవలసిన విషయం ఎందుకంటే ఎన్నో ప్రభుత్వాలు మారినై కానీ మా తాత ముత్తాతల నుంచి మేము బండరాయి కొట్టి నివసిస్తున్నాము. కానీ గత ప్రభుత్వాలు గత పాలకులు పరిపాలించారు. కానీ మమ్ములను గుర్తించలేకపోయారు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డి గారు చీఫ్ మినిస్టర్ గా ఉండడం వలన మన జాతి బిడ్డలకి మంచి భవిష్యత్తు ఉండాలని తుర్కకాశ కార్మికులకు గుర్తించి వారికి సహాయం చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు మేము చాలా చాలా గర్వపడుతున్నాము. కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు రేవంత్ రెడ్డి గారికి మేము చాలా రుణపడి ఉంటాము. మా తుర్కకాశ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్ గారు నల్లగొండ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహీం గారు నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా గారు వారు కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా చాలా రుణపడి ఉంటాము ఎందుకంటే మమ్ములను గుర్తించినందుకు మా జాతి బిడ్డలను ప్రభుత్వం నుండి మాకు సహాయం చేయడం, మా తుర్కకాశ మిత్రులకు కార్మికులకు మీరు అందించే జనరేటర్స్ మరియు టోల్గేట్స్ అండ్ స్టోన్ కటింగ్ మిషిన్లు మాకు చాలా సాయం చేసినందుకు మీకు రుణపడి ఉంటాము అని తురక కాషా కార్మికులు అన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-గురువులకు ఘనంగా సన్మానించిన విద్యార్థులు**



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 25 :**
మాక్లూర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్రాద్ గ్రామంలో పదవ తరగతి 2008-9 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. 17 సంవత్సరాల తరువాత తమ గురువులను కలుసుకొవడం జరిగిందని తెలిపారు. ఇందులో ముందుగా పాఠశాల గురువులకు స్వాగతం పలుకుతూ విద్యార్థులు పూలమాల శాలువాతో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజేంధర్, ఉపాధ్యాయులు మధుర, కంచాన, ప్రమోద్, పుర్వవిద్యార్థులు, అమ్రాద్ తాండా నరేశ్ నాయక్, విద్యార్థులు కలుసుకోవడం జరిగింది.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా టౌన్ నల్లగొండ జిల్లా టుడే నల్లగొండ బ్యూరో**



నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం,హాలియా మున్సిపాలిటీ 7వ వార్డుకు చెందిన లింగాకార్ శిరీష శంకర్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన హాలియా మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి గారు. ఈ సందర్భంగా నూతన గృహానికి రిబ్బన్ కట్ చేసి, శిరీష ,శంకర్ దంపతులను అభినందించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతోమంది కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతోందని అన్నారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ సలహాధారు నకిరేకంటి సైదులు,6వ వార్డు కౌన్సిలర్ బొంగరాల యేసురాజు,8వ వార్డు కౌన్సిలర్ గౌహర్ జబీన్ మజహార్,12వ వార్డు కౌన్సిలర్ సలహాధారు యడవెల్లి రంజిత్, పోలె మధు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న గిరింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగష్టు 26 న్యూస్ మహేశ్వరం నియోజకవర్గంలో జరిగిన పలు వివాహ వేడుకలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కందుకూరు మండల కేంద్రంలోని సామ నర్సింహారెడ్డి గార్డెన్స్‌లో జరిగిన వైష్ణవి--రాజు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే మహేశ్వరం గేట్ వద్ద ఉన్న ఎస్ఎస్ఆర్ అరుణ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన శైలజ--మహేందర్ రెడ్డి వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని నాదర్‌గుల్ డివిజన్‌లో ఉన్న కేఎల్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మధు యాదవ్--దుర్గా భవాని వివాహ వేడుకలో చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

# బడంగ్‌పేట్‌లో శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ హాల్ ప్రారంభం



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగష్టు 26 న్యూస్**
జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్‌పేట్‌లో అన్ని హంగులు, ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన సి.కె.ఆర్ అండ్ కే.టీ.ఆర్ శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ హాల్ ఘనంగా ప్రారంభమైంది. కన్వెన్షన్ హాల్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె కన్వెన్షన్ హాల్ యజమాని శ్రీనివాస్ గుప్తాకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్, మీర్‌పేట్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు రామిరెడ్డి రాంరెడ్డి, అర్కల కామేష్ రెడ్డి, నాయకులు స్వర్ణగంటి అర్జున్, బీమిడి జంగారెడ్డి, పెద్దబాయి శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కన్వెన్షన్ హాల్ యజమాని శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతి హిల్స్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వరికుప్పల శివ

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి )**
**ఆగష్టు 26 న్యూస్**
తనపై నమ్మకం ఉంచి +ఎవీజ 58వ డివిజన్ ప్రశాంతి హిల్స్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించినందుకు వరికుప్పల శివ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి తనను ప్రశాంతి హిల్స్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జక్కిడి శివ చరణ్



రెడ్డితో పాటు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి సంతోష్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=), మహేశ్వరం నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సుభాన్ యాదవ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి, తెలంగాణ యూత్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి అనుగుణంగా యువతను కాంగ్రెస్ పార్టీ వైపు మరింతగా ఆకర్షిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వరికుప్పల శివ తెలిపారు. తనకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# సాయి సామల చెస్ అకాడమీ విద్యార్థులకు ఘన సన్మానం

**మీడియా టుడే:( ఆగష్టు 26)**
**నిజామాబాద్ జిల్లా: బోధన్ మండలం:**
బోధన్ పట్టణంలోని సాయి సామల చెస్ అకాడమీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెస్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోశాల నందు ఆర్య సమాజ్‌లో ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యా వికాస్ కళాశాల అధినేత శ్రీనివాస్ హాజరైనారు. సాయి శ్యామల అకాడమీ కోఆర్డినేటర్ సాయిబాబా , కళాశాల అధినేత శ్రీనివాస్ కి పుష్ప గుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సత్కరించ సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి విజేత సాధించిన విద్యార్థులకు అండర్-17, చదరంగా పోటీలో రిష్విక్ బొర్రోల్లా ఛాంపియన్, గౌరాంగ్ అశోక్ రన్నరప్‌గా, అండర్-13లో గౌరాంగ్ అశోక్ ఛాంపియన్గా నిలిచిన విద్యార్థులను శ్రీనివాస్ శాలువతో ఘనంగా సన్మానించి అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు సామల సాయి సుహాస్, మాదయ్యగారి హితేంద్ర, ల్యాడ్లీ బ్రహ్మిణి అర్హత సాధించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ చెస్ ద్వారా ఏకాగ్రత, ఓపిక, ముందుచూపు, వ్యూహాత్మక ఆలోచన పెంపొందు తాయని తెలిపారు. చదరంగా విజేతలకు, అకాడమీకి నగదు బహుమతులు ప్రకటించి. వాటిని సెప్టెంబర్ 5న విద్యా వికాస్ కాలేజీలో అందజేస్తామని తెలిపారు. అకాడమీ కోచ్ ఢ కోఆర్డినేటర్ సాయిబాబా సామల మాట్లాడుతూ విద్యార్థుల విజయాలకు తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల క్రమశిక్షణ, నిరంతర సాధన ఎంతో ముఖ్యమని తెలిపారు. బోధన్ నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో



మరింత మంది చెస్ క్రీడాకారులను తీర్చిదిద్దడమే తమ అకాడమీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, తల్లిదండ్రులు, మీడియా ప్రతినిధులు, మరియు చెస్ అభిమానులు, తదితరులు ,పాల్గొన్నారు.

# శుభోదయం పత్రిక ఆవిష్కరించిన మాజీ మంత్రి హరీష్ రావు



**జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 26**
జగిత్యాల పట్టణానికి చెందిన పాత్రికేయుడు నార్ల పరశురాం ఎడిటర్ గా ప్రారంభమైన శుభోదయం భారత్ దినపత్రిక మాజీ మంత్రి,సిద్ధిపేట ఎమ్మెల్యే శ్రీ తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా హైదరాబాదు లోని ఆయన నివాసంలో ఆవిష్కరించడమైనది .. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో శుభోదయం భారత్ ఒక ఉన్నతమైన స్థానాన్ని అధిరోహించాలని, ప్రజా సమస్యలను ,ఎప్పటికప్పుడు ఎలాంటి పక్షపాతం లేకుండా చూపాలని, వార్తలను సేకరించే క్రమంలో ఎలాంటి ఒత్తిళ్లు ఎదురైనా ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని ముందుకెళ్లాలని , ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సమాజ శ్రేయస్సు పై దృష్టి పెట్టాలని ఒక మంచి పత్రికగా పేరు సంపాదించాలని అన్నారు.. పత్రికా యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ స్త్ర.తీ. దేశాయ్ పడాల శ్రీనివాస్ మానాలకిషన్ రాగుల పరుశురాం గౌడ్ గార్లు పాల్గొన్నారు

# ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ, వార్డు సభలు

**ఓటరు జాబితాలో పేర్లు, వివరాలను సరిచూసుకోవాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా ఆగష్టు26(మీడియా టుడే)**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఆగస్టు 27న జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామసభలు, వార్డుసభలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభల్లో సంబంధిత పోలింగ్ కేంద్ర స్థాయి అధికారులు తమ పరిధిలోని ఓటరు జాబితాలను ప్రజల సమక్షంలో చదివి వినిపిస్తారని పేర్కొన్నారు. ఓటర్లు తమ పేరు, చిరునామా, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకునేందుకు అవకాశం కల్పిస్తారని తెలిపారు. అర్హులైన పౌరులు ఓటరు జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకునేందుకు దరఖాస్తు నమూనా--6, పేరు తొలగింపు లేదా అభ్యంతరాల కోసం నమూనా--7, వివరాల సవరణ కోసం నమూనా--8ను వినియోగించుకోవాలని సూచించారు. ఆచూకీ లేని, ఇతర ప్రాంతాలకు వెళ్లిన, మరణించిన, రెండు చోట్ల నమోదైన ఓటర్ల జాబితాలను కూడా గ్రామ, వార్డు సభల్లో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. అందులో ఏవైనా తప్పులు ఉన్నట్లు గుర్తిస్తే తగిన ఆధారాలతో సవరణకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ జాబితాలతోపాటు అసంగత వివరాలు ఉన్న, గత ఓటరు జాబితాతో అనుసంధానం కాని ఓటర్ల వివరాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంచి ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పారదర్శకత పాటించనున్నట్లు వెల్లడించారు. అసంగత వివరాలు ఉన్న, గత ఓటరు జాబితాతో అనుసంధానం కాని ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. సంబంధిత పోలింగ్ కేంద్ర స్థాయి అధికారి ద్వారా ఓటరుకు లేదా వారి కుటుంబ సభ్యులకు నోటీసులు అందజేస్తారని పేర్కొన్నారు. నోటీసులో తెలిపిన తేదీ, సమయం, ప్రదేశంలో ఓటరు స్వయంగా విచారణకు హాజరై అవసరమైన అసలు ధ్రువపత్రాలను చూపించాలని సూచించారు. ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 20 వరకు సమీప గ్రామ పంచాయతీ భవనం లేదా వార్డు కార్యాల యంలో విచారణలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఎన్నికల నమోదు అధికారి లేదా సహాయ ఎన్నికల నమోదు అధికారి ఎదుట హాజరై ధ్రువపత్రాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం ఓటర్ల సేవల అంతర్జాల వేదిక ద్వారా కూడా సంబంధిత పత్రాలను ముందుగానే జతచేయవచ్చని తెలిపారు. 2026 అక్టోబర్ 1వ తేదీని అర్హత తేదీగా నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. 1987 జూలై 1కి ముందు జన్మించిన వారు ఎన్నికల సంఘం గుర్తించిన ధ్రువపత్రాల్లో ఏదైనా ఒకటి సమర్పించాలని పేర్కొన్నారు. 1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమ ధ్రువపత్రంతోపాటు తల్లి లేదా తండ్రికి సంబంధించిన ధ్రువపత్రాల్లో ఏదైనా ఒకటి అందజేయాలని తెలిపారు. 2004 డిసెంబర్ 2 తరువాత జన్మించిన వారు తమ ధ్రువపత్రంతోపాటు తల్లిదండ్రు ద్దరి ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు. శాశ్వత నివాస, అటవీ హక్కులు, కుల, జనన ధ్రువపత్రాలు, కుటుంబ నమోదుపత్రం, ప్రభుత్వ భూమి లేదా గృహ కేటాయింపు పత్రం, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు, పదో తరగతి లేదా ఇతర విద్యార్హత పత్రాలను సమర్పించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ గుర్తింపు కార్డు, పింఛను చెల్లింపు ఆదేశ పత్రం, జాతీయ పౌరుల నమోదుపత్రంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, బ్యాంకులు, తపాలా కార్యాలయాలు, జీవిత బీమా సంస్థలు జారీ చేసిన గుర్తింపు పత్రాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారని పేర్కొన్నారు. 2002 ప్రత్యేక సమగ్ర సవరణ జాబితాతో వివరాలు సక్రమంగా అనుసంధానమైన ఓటర్లు అదనపు ధ్రువపత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆగస్టు 10లోగా గణన పత్రాన్ని సమర్పించని వారు దావాలు, అభ్యంతరాల స్వీకరణ కాలంలో దరఖాస్తు నమూనా--6తోపాటు నిర్ణీత ప్రకటన పత్రాన్ని అందజేయవచ్చని పేర్కొన్నారు. ప్రజలు ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని కలెక్టర్ కోరారు. పేరు నమోదు కాకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా సవరణకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ఈ ప్రక్రియపై సందేహాలు లేదా సమస్యలు ఉంటే దూరవాణి సంప్రదింపుల నమోదు సేవ, జాతీయ ఓటరు సేవల ఫిర్యాదుల అంతర్జాల వేదిక ద్వారా లేదా 1950 ఉచిత సహాయ సంఖ్యను సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.

# నర్సంపేటలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు



**వరంగల్ జిల్లా, ఆగస్టు 26 ( మీడియా టుడే):**
వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో బుధవారం జమే మజీద్ కమిటీ, జమాలే బహార్ దర్గా కమిటీ, మిలాద్ కమిటీ, అల్ మదీనా యూత్ కమిటీల ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా మిలాద్ ఉన్ నబీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం మల్లంపల్లి రోడ్డులోని హజ్రత్ సయ్యద్ జమాలే బహార్ బాబా రహమతుల్లాలై దర్గా వద్ద నుండి జులూస్ పట్టణ పురవీధుల్లో నిర్వహించారు. ఈ జలూస్ లో ముస్లిం మత పెద్దలు, మదర్సా పిల్లలు , యువకులు జెండాలతో మహమ్మద్ ప్రవక్త బోదనలను చదువుతూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ జలుస్ లో భాగంగా పానీయాలు, షర్బతులు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే "ఏక్ పేడ్ నబీకే నామ్" అనే నినాదంతో మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుక సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జామే మజీద్ కమిటీ అధ్యక్షులు మీర్జా మసూద్ అలీ బేగ్ , కౌన్సిలర్ సలావుద్దీన్ అయుబ్ ఖాన్ , కార్యదర్శి షేక్ యాకూబ్ పాషా గారు, ముర్షద్, హాజీ పాషా, బడెను, ఖలీల్, జలీల్ , అహ్మద్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ ఫోన్ సైబర్ సెక్యూరిటీపై పరిశోధనకు పీహెచ్.డీ

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 26 :**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ లోని, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి కోక విజయ్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'స్మార్ట్ ఫోన్లలో ఇన్ స్టాలేషన్ అనంతర సైబర్ దాడులను గుర్తించి, వాటి ప్రభావాన్ని తగ్గించే అనుకూల వ్యవస్థ'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. కిరీట్ ముప్పవరం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, అప్లికేషన్ ఇన్ స్టాలేషన్ తరువాత తలెత్తే కొత్త ముప్పుల నుంచి ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ భద్రతను బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తుందని తెలియజేశారు. ఈ పరిశోధన, నకిలీ అప్లికేషన్లు, మ్యాన్-ఇన్-ది-డిస్క్ దాడులు, రీప్యాకేజింగ్, ప్రివిలేజ్ ఎస్కలేషన్, యూఐ స్పూఫింగ్ వంటి ముప్పులను నిజ సమయంలో గుర్తించడానికి, ప్రవర్తనా పర్యవేక్షణ, మెషిన్ లెర్నింగ్, రిస్క్-ఆధారిత ప్రతిస్పందన యంత్రాంగాలను మిళితం చేసే ఒక అనుకూల భద్రతా ఫ్రేమ్ వర్కును అభివృద్ధి చేసిందన్నారు. ప్రతిపాదిత పద్ధతులు నకిలీ-యాప్ గుర్తింపులో 95.83 శాతం ఖచ్చితత్వాన్ని, ఎం ఐ టిడి దాడి గుర్తింపులో 97.33 శాతం ఖచ్చితత్వాన్ని సాధించగా, డైనమిక్ సెక్యూరిటీ అసెస్ మెంట్ ఫ్రేమ్ వర్క్ 94.7 శాతం గుర్తింపు ఖచ్చితత్వాన్ని నమోదు చేసి, ఇన్ స్టాలేషన్ తరువాత జరిగే విజయవంతమైన దాడులను గణనీయంగా తగ్గించినట్టు వివరించారు. ఈ పరిశోధనను బెంచ్ మార్క్ డేటాసెట్లను



ఉపయోగించి ధృవీకరించారని, ఇది కనిష్ట వనరుల వినియోగంతో మెరుగైన దాడి నివారణను ప్రదర్శించి, వనరుల కొరత ఉన్న స్మార్ట్ ఫోన్లలో ఆచరణాత్మక వినియోగానికి దాని సామర్థ్యాన్ని ప్రస్ఫుటీకరిస్తోందన్నారు. డాక్టర్ విజయ్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# శాంతి, ఐక్యతలే మహమ్మద్ ప్రవక్త బోధనల సారం

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**- ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

**- రామంతాపూర్ కేసీఆర్ నగరంలో ఘనంగా వేడుకలు**



**ఉప్పల్, ఆగస్టు 26 (మీడియా టుడే మేడ్చల్ బ్యూరో):**
ఇస్లాం మత ప్రవక్త హజ్రత్ మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హృదయపూర్వక పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. రామంతాపూర్‌లోని కేసీఆర్ నగరంలో నిర్వహించిన మిలాద్-ఉన్-నబీ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సోదరభావం, శాంతి, సహనం, ప్రేమ, కరుణ వంటి మానవీయ విలువలను ప్రబోధించిన మహమ్మద్ ప్రవక్త బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు ఈ మార్గదర్శకాలు ఎల్లప్పుడూ ఉపయోగపడతాయని పేర్కొంటూ, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నగర్‌లో చెత్త తొలగింపునకు తక్షణ చర్యలు

**ఎమ్మెల్యే బండారి -- రోడ్లపై చెత్త పేరుకుపోవడంపై ప్రజా ఫిర్యాదుల స్పందన**

**- పరిశుభ్రతలో రాజీ పడొద్దు.. అధికారులకు, రాంకీ సిబ్బందికి ఎమ్మెల్యే హెచ్చరిక**



**ఉప్పల్, ఆగస్టు 26 (మీడియా టుడే మేడ్చల్ బ్యూరో):**
రామంతాపూర్ బగాయత్ ప్రాంతంలోని కేసీఆర్ నగర్ సమీపంలో రహదారులపై చెత్త పేరుకుపోయిందంటూ స్థానిక ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి వెంటనే స్పందించారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి, రోడ్లను శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులతో పాటు రాంకీ సంస్థ ప్రతినిధులతో మాట్లాడిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే సహించేది లేదని స్పష్టం చేశారు. కాలనీల్లో చెత్త సేకరణ పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఎక్కడా చెత్త కుప్పలు ఉండకూడదని తేల్చిచెప్పారు. ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం అందించడమే లక్ష్యమని, రామంతాపూర్ బగాయత్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తుకు భూక్య జంపన్న భరోసా

## శంకరాజుపల్లిలో ఉచిత కంప్యూటర్ శిక్షణకు శ్రీకారం




ములుగు జిల్లా శంకరాజుపల్లి ఆగష్టు26(మీడియా టుడే) గ్రామీణ ప్రాంత యువతకు సాంకేతిక నైపుణ్యాలను అందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న సూచన మేరకు ఏటూరునాగారం మండలం శంకరాజుపల్లిలో యువతీ యువకులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మూడు నెలలపాటు ఈ శిక్షణ కొనసాగనుంది. భూక్య జంపన్న చొరవతో గ్రామీణ యువతకు కంప్యూటర్ విద్యను ఉచితంగా అందుబాటులోకి తీసుకురావడం పట్ల స్థానిక యువత హర్షం వ్యక్తం చేస్తోంది. జాడి మౌనిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో కంప్యూటర్ ప్రాథమిక అంశాలు, టైపింగ్, ఎంఎస్ ఆఫీస్, ఇంటర్నెట్ వినియోగం, ఆన్‌లైన్ దరఖాస్తుల విధానం, డిజిటల్ సేవలపై శిక్షణ ఇస్తున్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఉద్యోగ సాధనకు ఎంతో కీలకమని నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంత యువతకు సాంకేతిక విద్య అందక అవకాశాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. యువత నైపుణ్యాలను పెంపొందించేందుకు భూక్య జంపన్న చేస్తున్న కృషి అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని యువత తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

# గ్రామాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యం

**4 కోట్ల 46 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**

**వ్యవసాయ మార్కెట్ యార్డుల అభివృద్ధికి 3 కోట్ల 11 లక్షల రూపాయలు**

**శివాపూర్, గోగుపల్లిలో కోటి 35 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైన్లు ప్రారంభం**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**ములుగు జిల్లా ఏటూరునాగారం, తాడ్వాయి మండలాలు ఆగష్టు26(మీడియా టుడే)**
గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం తాడ్వాయి, ఏటూరునాగారం మండలాల్లో 4 కోట్ల 46 లక్షల రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. తాడ్వాయి వ్యవసాయ మార్కెట్ యార్డులో 83 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం సీఆర్ఆర్--ప్లెయిన్ 2025--26 నిధులతో ఏటూరునాగారం మండలం శివాపూర్ గ్రామంలో 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డు, సీసీ డ్రైన్లను ప్రారంభించారు. శివాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గోగుపల్లిలో 55 లక్షల రూపాయలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును ప్రజలకు అందుబాటులోకితీసుకొచ్చారు. అనంతరం టూరునాగారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ నిధులు 2 కోట్ల 28 లక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ, మారుమూల గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రహదారులు, మురుగునీటి కాలువల నిర్మాణంతోపాటు వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో వసతుల కల్పనకు అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ రఘు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్ ముఠాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి

## - హైదరాబాద్ సీపీ సజ్జనార్



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 26:**
సాంప్రదాయ జేబుదొంగతనాలకు ఆధునిక సైబర్ నేరాలను జోడించి అమాయకుల బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్న సరికొత్త హైబ్రిడ్ సైబర్ ఫ్రాడ్ ముఠాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి అని హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సజ్జనార్ అన్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్నవారే లక్ష్యంగా ఈ ముఠాలు వ్యవస్థీకృతంగా దోపిడీకి పాల్పడుతున్నట్లు మా దర్యాప్తులో వెల్లడైంది అని తెలిపారు. బస్టాండ్లు, రద్దీ బస్సుల్లో ప్రయాణికులు ఫోన్ అన్‌లాక్ చేసే సమయంలో పిన్/ప్యాటర్న్ నిశితంగా గమనించి ఫోన్లను చోరీ చేస్తున్నారు. ఒకవేళ లాక్ తెలియకపోతే.. బాధితులు కాల్ చేసినప్పుడు 'మేము బస్సు కండక్టర్లం.. ఫోన్ ఇచ్చేస్తాం' అంటూ లేదా 'ఓనర్ వెరిఫికేషన్' పేరిట మాయమాటలు చెప్పి స్క్రీన్ పాస్‌వర్డ్‌లు రాబడుతున్నారు. అనంతరం ఫోన్ గ్యాలరీ, నోట్స్ యాప్‌లలో దాచుకున్న డెబిట్ కార్డులు, ఆధార్/పాన్ వివరాలను సేకరిస్తున్నారు. దొంగిలించిన సిమ్ కార్డు ద్వారా వచ్చే ఓటీపీలతో యూపీఐ, నెట్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్‌లు రీసెట్ చేసి, నిధులను ఆన్‌లైన్ గేమింగ్ యాప్స్, మ్యూల్ అకౌంట్లకు మళ్లించి డ్రా చేస్తున్నారు. ఈ తరహా నేరాలపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం ఇప్పటికే ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ తరహా నేరాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. ఫోన్ పోయినప్పుడు ఎవరైనా ఫోన్ చేసి ఇచ్చేస్తామని చెప్పినా.. ఎట్టిపరిస్థితుల్లోనూ స్క్రీన్ లాక్ పిన్, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దు. ఏటీఎం కార్డులు, బ్యాంకు పాస్‌బుక్, ఆధార్/పాన్ కార్డుల ఫోటోలను ఫోన్ గ్యాలరీలో, నోట్స్‌లో ఎప్పుడూ భద్రపరచుకోవద్దు. ఫోన్ పోయిన వెంటనే సిమ్ కార్డును, బ్యాంక్/యూపీఐ సేవలను తక్షణమే బ్లాక్ చేయించి, ఎవఅతీ.స్త్రశీజ.అఅ పోర్టల్‌లో ఫోన్ను బ్లాక్ చేయండి. సైబర్ మోసం జరిగినట్లు గుర్తిస్తే వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా ఎఎవఅతీఎతీఅవ.స్త్రశీజ.అఅ లో ఫిర్యాదు చేయండి అని తెలిపారు. ముఖ్యంగా ఇంట్లోని పెద్దలకు ఈ మోసాల గురించి వివరించి అప్రమత్తం చేయండి అని అన్నారు.

# గిరిజనుల ఐక్యత,సంస్కృతికి ప్రతిబింబం తీజ్ పండుగ

## మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 26:**
గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. మైసిగండిలో గిరిజనులు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన తీజ్ పండుగ వేడుకలకు ముఖ్యఅతిథిగా గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హాజరై, గిరిజన సోదర సోదరీమణులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెళ్లికాని గిరిజన యువతులు తీజ్ పండుగ సందర్భంగా ఎంతో భక్తిశ్రద్ధలతో తమ ఆరాధ్య దైవాలను పూజిస్తూ,మంచి వరుడు లభించి, తమకు త్వరగా వివాహం జరగాలని కోరుకోవడం ఈ పండుగలో కొనసాగుతున్న ఒక ప్రత్యేకమైన సంప్రదాయమని అన్నారు. తీజ్ పండుగ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, గిరిజనుల జీవన విధానం,విశ్వాసాలు, ఆచార సంప్రదాయాలు, ఐక్యతకు ప్రతిబింబమని ఆయన అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న గిరిజనుల ఆచార సంప్రదాయాలను పరిరక్షిస్తూ, వాటి గొప్పతనాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు శ్రీరాములు, తులసి రామ్, అర్జున్ ,ప్రకాష్,రంగస్వామి, గోవర్ధన్, రవీంద్ర, రాజు, గోపాల్,పరమేశ్,టీకి లాల్, శారద,నందిని, ఇందు, స్థానిక నేతలు,ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్--విజయవాడ హైవేపై ఘోర ప్రమాదం

**స్పాట్లో ఐదుగురు మృతి- చికిత్స పొందుతూ ఒకరు మృతి**

**20 మందికి తీవ్ర గాయాలు హాస్పటల్ కు తరలింపు**

**సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని సహాయక చర్యలు**

**సంఘటన స్థలానికి చేరుకున్న సూర్యాపేట జిల్లా కలెక్టర్, ఎస్పి**

**కోదాడ, ఆగస్టు 26 (మీడియా టుడే)-:**
హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంఘటన చోటు చేసుకుంది . కోదాడ మండలం దుర్గాపురం స్టేజీ వద్ద విజయవాడ వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ముందు వెళ్తున్న కంటైనర్ డీసీఎంను వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు చికిత్స పొందుతూ ఒకరి మృతి సమాచారం. మరో 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 42 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ఢీకొన్న ఘటనలో బస్సు ముందు భాగం తీవ్రంగా దెబ్బతింది. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అత్యవసర సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతులు, క్షతగాత్రుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# శివగల్ల యాదయ్య మాతృమూర్తి మృతి

## - TUFIDC చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పరామర్శ



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగష్టు 26 న్యూస్**
మహేశ్వరం మండలం 67వ డివిజన్ మంఖాల్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఖాజీ) డైరెక్టర్ శివగల్ల యాదయ్య గారి మాతృమూర్తి బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న తెలంగాణ పట్టణ ఆర్థిక, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఖఖీ×ఙజ) చైర్మన్ చల్లా నరసింహారెడ్డి గారు మంఖాల్‌లోని యాదయ్య నివాసానికి చేరుకుని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా యాదయ్యను, వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన చల్లా నరసింహారెడ్డి గారు, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు.

# యువత మహమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో నడవాలి

## టిఆర్ఎస్ మైనారిటీ నాయకులు ఎం.డి మెరాజ్ ఖాన్



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 26 :**
మహమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో నడుద్దాం అన్ని మైనారిటీ టిఆర్ఎస్ నాయకులు ఎం.డి మెరాజ్ ఖాన్ అన్నారు. బుధవారం మహమ్మద్ ప్రవక్త జయంతి (మిలాద్ ఉన్ నబీ) సందర్భంగా పటాన్ చెరు పట్టణంలో ని టంగుటూరి అంజయ్య ప్రభుత్వ దవాఖానాలో పట్టణ యువకులు అమీర్, ఇబ్రహీం ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిఆర్ఎస్ మైనారిటీ నాయకులు ఎం.డి మెరాజ్ ఖాన్ మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ జీవితాన్ని మనం గమనిస్తే ఒక విషయం స్పష్టంగా కనిపిస్తుంది, మాటల్లో మాత్రమే కాదు, చేతల్లో కూడా మానవత్వాన్ని చూపాలన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆహారం ఇవ్వడం, అనారోగ్యంతో ఉన్నవారికి అండగా నిలవడం, పేదలకు సహాయం చేయడం, బాధలో ఉన్నవారికి ధైర్యం చెప్పడం, ఇవే మనం ఆచరించాల్సిన నిజమైన విలువలు అని అన్నారు. ఈ మిలాద్ సందర్భంగా మనం ఒక సంకల్పం చేద్దాం " మన వల్ల ఒక్క మనిషికైనా మంచి జరగాలి, మన వల్ల ఒక్క కుటుంబానికైనా సహాయం అందించాలని " అన్నారు. ఈ కార్యక్రమంలో అమీర్, సోహైల్, ఇబ్రహీం, జబ్బార్, అజ్బార్, వసీం, మహమూద్ ముజీబ్, సమీర్, నహీద్ అలీ, యూసుఫ్, నవాజ్, షాదబ్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**సోనియా గాంధీ నగర్‌లో సీసీ కెమెరాల ప్రారంభం**

**- కాలనీల అభివృద్ధికి ఎప్పుడూ నా సహకారం ఉంటుంది: ఉప్పల్ ఎమ్మెల్యే**



**ఉప్పల్, ఆగస్టు 26 (మీడియా టుడే మేడ్చల్ హీరో):**
ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని సోనియా గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫేజ్-2 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కాలనీ ప్రజల భద్రత, రక్షణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కాలనీల్లో నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు మరింత భద్రత కల్పించేందుకు స్థానిక ప్రజలు, అసోసియేషన్ సభ్యులు కలిసి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. కాలనీ సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజలు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 25 :**
ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ఓనం పండుగ సందర్భంగా ఆర్మూర్ అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో అభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. నగేష్ శర్మ గురుస్వామి చేతుల మీదుగా గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వాములకు పంచామృతాభిషేకాలతో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి ఓనం పండుగ వేడుకను ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా ఓనం పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు పుట్టి మురళి, కార్యదర్శి మీసాల రవి, కోశాధికారి గజారెడ్డి సర్పారెడ్డి, ముఖ్య సలహాదారులు జనార్దన్ గౌడ్, బాలాజీ గంగామోహన్, గంట విష్ణవ్, ఖందేష్ శ్రీనివాస్, మీసాల రాజేశ్వర్, నందు, తదితరులు పాల్గొన్నారు.

# కరువు బారి నుంచి రైతాంగాన్ని ఆదుకోవాలి

**సాగర్ ఎడమ కాలువ, ఎస్ఎల్‌బీసీ, వరద కాలువల ద్వారా చెరువులు, కుంటలు నింపాలి**

**ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి: సీపీఎం నాయకులు**



**మీడియా టుడే ఆగస్టు 26**
**త్రిపురారం( నల్లగొండ జిల్లా బ్యూరో )**

తెలంగాణ రాష్ట్రంలో సరిపడా వర్షాలు కురవక రైతాంగం తీవ్ర కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి సాగర్ ఎడమ కాలువ, ఎస్ఎల్‌బీసీ, వరద కాలువల ద్వారా నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యురాలు పి. వరలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం త్రిపురారం మండల సీపీఎం కమిటీ సమావేశం గోగుల ఇద్దయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన లక్ష్మీనారాయణ, వరలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు లేక తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నా ప్రభుత్వం రైతాంగం పట్ల కనీసం కనికరం చూపడం లేదని విమర్శించారు. నల్గొండ జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు రైతుల సమస్యలను అర్థం చేసుకుని చెరువులు, కుంటలు నింపేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.నల్గొండ జిల్లాలో పత్తితో పాటు ఇతర మెట్ట పంటలు కూడా ఎండిపోయే దశకు చేరుకున్నాయని వారు తెలిపారు. రైతులను ఆదుకోవడంతో పాటు భూగర్భ జలాలను పెంచేందుకు సాగర్ ఎడమ కాలువ, ఎస్ఎల్‌బీసీ, వరద కాలువల ద్వారా నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు.రైతాంగాన్ని కరువు నుంచి ఆదుకునేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని సీపీఎం నాయకులు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతన్నను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి దైద శ్రీనివాస్, మండల నాయకులు కొప్పు వెంకన్న, సిహెచ్. రామచంద్రం, గోగుల ఇద్దయ్య, నల్గొండ నర్సిరెడ్డి, రెబడాల రాములు, ఎస్కె జానీ, అన్నేపాకు వెంకన్న, కొంచెం భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# దోరకుంట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**- మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం**

**కోదాడ, ఆగస్టు 26 (మీడియా టుడే)–:**
సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దోరకుంట సమీపంలోని హైదరాబాద్––విజయవాడ జాతీయ రహదారిపై తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కంటైనర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో ప్రాణనష్టం సంభవించడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన ప్రయాణికుల జీవితాలు మార్గమధ్యంలోనే విషాదాంతం కావడం హృదయవిదారకమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు ఈ అపార విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రమాదంలో గాయపడిన ప్రతి ఒక్కరికీ సకాలంలో అత్యుత్తమ వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, చికిత్స విషయంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా చూడాలని సూచించారు. క్షతగాత్రులు త్వరగా



కోలుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆకాంక్షించారు.

# తెలంగాణ ఆధార్ పార్టీ జిల్లాస్థాయి ముఖ్య నాయకుల సమావేశం

**కుక్కల నాగేశ్వరరావు గౌడ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆధార్ పార్టీ**

**ముఖ్య అతిథి ఈదా శేషగిరిరావు, రాష్ట్ర అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది**

**బూర సైదారావు గౌడ్, ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జి**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : నగరంలో ప్రకాష్ నగర్ ఏటి ఒడ్డున వెంకటేశ్వర గెస్ట్ హౌస్ లో ఖమ్మం జిల్లా ఆధార్ పార్టీ అధ్యక్షులు కుక్కల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా మహాసభ ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా సుప్రీంకోర్టు న్యాయవాది ఆధార్ పార్టీరాష్ట్రఅధ్యక్షులుహాజరయ్యారు.ఈ సమావేశంలో ఆధార్ పార్టీ లక్ష్యాలు,సిద్ధాంతాలు ప్రజల సమస్యలు,పరిష్కార దిశగా ప్రణాళికలు రాబోయే ఎన్నికల వ్యవహారచన, కార్యకర్తల బాధ్యతలు,పార్టీ బలోపేతం ప్రజలం భాగస్వామ్యంతో కొత్త మార్పుల కోసం కలిసికట్టుగా ముందుకు సాగడం వంటి అంశాలు చర్చించబడ్డాయి .ముఖ్య అతిథిగా హాజరైన ఈదా శేషగిరిరావు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లో ఆధార్ పార్టీ పోటీ చేసే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. సామాజిక న్యాయం ఆధార పార్టీలో సాధ్యమవుతుందని అన్ని వర్గాల ప్రజలకు (ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ )ఆధార్ పార్టీ వెన్నంటి ఉంటుందని చెప్పారు.రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఖమ్మం వరంగల్ హైదరాబాద్ జిల్లాల్లో ఆధార్ పార్టీ సత్తా చూపుతోందని తెలిపారు.ఈ సమావేశంలో ఆదిలాబాద్ నాగర్ కర్నూల్ నల్గొండ అచ్చంపేట కల్వకుర్తి సూర్యాపేట ఉప్పల్ జనగాం కొత్తగూడెం ఖమ్మం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన గర్భిణి


**సమయస్ఫూర్తితో స్పందించిన 108 సిబ్బంది -- తల్లీబిడ్డ క్షేమం**




**నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఆగస్టు 26(మీడియా టుడే న్యూస్ )**
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన ఉప్పుల లావణ్యకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే 108 పైలట్ వైనాల నాగరాజు, ఈఎంటి ప్రవీణ్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని గర్భిణిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తున్నారు. అయితే మార్గమధ్యలో పురిటి నొప్పులు తీవ్రం కావడంతో పరిస్థితిని గమనించిన ఈఎంటి ప్రవీణ్ చాకచక్యంగా స్పందించి, అవసరమైన ప్రాథమిక వైద్య సహాయం అందిస్తూ అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం చేయించారు.లావణ్య పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవం అనంతరం తల్లీబిడ్డలను సురక్షితంగా జి ఎం సి నర్సంపేటకు తరలించారు. ప్రస్తుతం తల్లీబిడ్డల ఆరోగ్య పరిస్థితి క్షేమంగా ఉన్నట్లు సమాచారం.అత్యవసర సమయంలో ఏమాత్రం ఆలస్యం చేయకుండా సమయస్ఫూర్తితో స్పందించి ప్రసవం సురక్షితంగా నిర్వహించిన ఈఎంటి ప్రవీణ్, అలాగే వెంటనే స్పందించి అంబులెన్స్‌ను నడిపించిన పైలట్ వైనాల నాగరాజు సేవలను కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.ప్రాణాలను కాపాడటమే కాదు... కొత్త ప్రాణాన్ని సురక్షితంగా ఈ లోకంలోకి తీసుకురావడంలోనూ 108 సేవలు కీలకపాత్ర పోషిస్తున్నాయి.

# న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిన బాధితులు

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 26):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం కాంసానిపల్లికి గ్రామానికి చెందిన ఉప సర్పంచు పోల జితేందర్ తనను అంతమొందిస్తానని శపథం పూనుకున్నాడని బాధితుడు ఎండి అబుబాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22 శనివారం నా అల్లుడు సజ్జుతో ఫోన్‌లో మాట్లాడిన ఉప సర్పంచు జితేందర్ మీ మామను ఎన్ని రోజులకైనా చంపుతానని, వాళ్ల కుటుంబ సభ్యులపై కక్ష తీర్చుకుంటానని అన్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ మేరకు నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని తెలిపాడు.గతంలోనూ గ్రామస్తులతో పలు సందర్భాలలో ఆ తురుకోడు అబ్బుగాడిని ఎప్పటికైనా చంపుతానని చెప్పిన సందర్భాలు ఉన్నాయని. ఇటీవలి కాలంలో ఉప సర్పంచు అయ్యాక రాజకీయంగా కొందరి మాటలు నమ్మి నా కుటుంబాన్ని టార్గెట్ చేశాడని. ఎక్కడైనా ఎదురు పడినా, కోపంతో అదో రకంగా తనవైపు చూస్తున్నాడనిగంజాయి బ్యాచ్‌తో చంపిస్తాహైద్రాబాద్‌లోని వనస్థలిపురంలో ఉన్న గంజాయి బ్యాచ్‌తో తనను చంపిస్తానని, అలాగే గ్రామంలో ఉన్న మరో కుటుంబాన్ని అంతం చేస్తానని గ్రామంలో చెప్పుకుని తిరుగుతున్నాడని చెప్పారు. అల్లుడితో అన్నాడని, అతడు నాకు, నా కుటుంబ సభ్యులతో చెప్పడంతో నిద్రలు లేని రాత్రులు గడుపుతున్నాం అని రాత్రివేళ తాగి తిరిగే ఉప సర్పంచు ఎప్పుడు ఏం చేస్తాడోనని భయంగా ఉందన్నారు. కారులో కొంత మంది యువకులను తీసుకుని తాగుకుంటూ మా ఇంటిపై రెక్కీ నిర్వహిస్తున్నాడని. నేను, నా కుటుంబ సభ్యులు ఎక్కడికి తిరుగుతున్నాడో ఆరా తీస్తున్నాడని. ఉప సర్పంచు పదవి అయి పోయేవరకు గ్రామంలో నా కుంటుంబంతో పాటు మరో కుటుంబాన్ని అంతమొందించి తీరుతానని సవాలు విసురుతున్నాడని. ఎప్పుడు మత్తులో ఉండే ఆ ఉప సర్పంచు ఏం చేస్తాడోననే భయం వెంటాడుతుందని




ఆవేదన వ్యక్తం చేశారు. ఉప సర్పంచు నుంచి తనకు తన కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని, నాకు, నా కుటుంబ సభ్యులకు ఏదైనా జరిగితే ఉప సర్పంచు జితేందర్‌నే బాధ్యత వహించాల్సి ఉంటదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# గిరిజనుల సాంప్రదాయ తీజ్"""

**ఉత్సవ ఊరేగింపులో పాల్గొన్న మాజీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 26**
గిరిజన సంప్రదాయ పండుగ తీజ్ ఉత్సవాలలో మాజీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రకృతి దేవతకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన యువతులు,యువకులు ప్రకృతినే దైవంగా భావించి పుట్ట మట్టి తీసుకొచ్చి అందులో విత్తనాలు వేసి మొలకలు వచ్చే వరకు 9 రోజుల పాటు నిష్ఠతో పూజలు చేసి భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేస్తే కోరుకున్న కోరికలు తీరుతాయని నమ్ముతారని ఆ నమ్మకాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారని అన్నారు. ఇంతటి పవిత్ర పూజా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషం కలిగించిందని అన్నారు. తీజ్ పండుగ సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ నందిమల్ల అశోక్ వాకిటి శ్రీధర్ గిరిజన సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

# ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వరికుప్పల శివ నియామకం

**శివ నియామకంపై సామిడి గోపాల్ రెడ్డి హర్షం**






**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగస్టు 26 న్యూస్ :**
ప్రశాంతి హిల్స్ డివిజన్ 58కు నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వరికుప్పల శివ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా సామిడి గోపాల్ రెడ్డి వరికుప్పల శివకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అన్నారు. తనతో పాటు పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలకు ఖూ= గారు మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మల రవీందర్ రెడ్డి, మట్ట సత్యనారాయణ, కోఆప్షన్ సభ్యులు జెటావత్ రవినాయక్, ౧+ యూత్ సెక్రటరీ చరణ్ రెడ్డి సామిడి, ధరావత్ స్వామి నాయక్, మహిళా అధ్యక్షురాలు కాట్నే పద్మశ్రీ, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ పద్మారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నక్క బాలకృష్ణ, గండికోట అంజయ్య, కేతావత్ చిన్న, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మదర్ తెరిసా జన్మదిన వేడుకలు




**మీడియా టుడే ఎర్రుపాలెం:**
మదర్ తెరిసా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సేవా భావంతో సమాజంలో అభాగ్యులను ఆదరించాలని కిండిల్ రూరల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు వి అనుష పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం బాలాజీ భవన్ వృద్ధాశ్రమ నందు కిండిల్ ఆధ్వర్యంలో మదర్ తెరిసా జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించి ఆ మహనీయురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సొసైటీ అధ్యక్షురాలు అనూష మాట్లాడుతూ మదర్ తెరిసా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మెలగాలని ప్రార్థించి పెదవుల కన్నా సహాయం చేసి చేతుల మిన్న అని ఆ దిశగా అన్నార్తులను ఆదరించే ఆదుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలోని దయార్థులను ఎంతో కొంత సేవాభావంతో ఆదుకొని సేవ చేయాలని తెలిపారు. ఈ క్రమంలో ఆశ్రమంలోని వృద్ధులకు పాలు,పండ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కనకవల్లి సత్యనారాయణ, జయమ్మ, బాలాజీ భవన్ కన్వీనర్ కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, దూపకుంట్ల వెంకటేశ్వరరావు,సముద్రాల మోహన్ రావు, గంగాధర్ రెడ్డి, వీరభద్రరావు,అప్పిరెడ్డి, జి పి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# పంజుగులలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**మజీద్ నుంచి మైబు స్వామి దర్గా వరకు ప్రత్యేక కార్యక్రమం..**

**అనంతరం మజీద్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం**




**కల్వకుర్తి,ఆగస్టు 26,(జనం సాక్షి)నాగర్కర్నూల్ జిల్లా**
కల్వకుర్తిమండల ంపంజుగుల గ్రామంలో మిలాద్ ఉన్ నబీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు, కార్యక్రమాలు చేపట్టారు. మజీద్ నుంచి మైబు స్వామి దర్గా వరకు కార్యక్రమాన్ని నిర్వహించారు.మత పెద్దలు,యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రవక్త మహమ్మద్ సందేశాలను స్మరించుకుంటూ సోదరభావం,శాంతి, ఐక్యతను చాటుతూ కార్యక్రమాన్ని కొనసాగించారు.అనంతరం మజీద్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురికి అన్నదానం చేసి మత సామరస్యాన్ని చాటారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో మహమ్మద్ రావుప్, ఖాజ, మాసూమ్, జాంగీర్, మౌలానా, ఆరిప్, ఇమ్రాన్, ముజీప్, ఇబ్రహీం, మాలిక్, సలామ్, పాషా, షబ్బీర్, మహమూద్, అన్వర్, సమ్మద్, ముస్తఫా, షాబుద్దీన్, మద్దుమ్ అల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి



**మీడియా టుడే, ఆగస్టు26/అలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామం అభివృద్ధే లక్ష్యంగా డోజర్ బండితో సిసి రోడ్ల చుట్టూ ఉన్న చెట్లను,రాళ్లను తొలగిస్తున్న సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి.సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ, వీధిలైట్లు,రేషన్ కార్డులు,పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని గ్రామ ప్రజలకు అందే విధంగా చూస్తానని ఆయన అన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి వార్డు తిరుగుతూ వార్డులో ఉన్న సమస్యలన్నిటిని తెలుసుకొని పరిశుభ్రత చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివిధ వివాహ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**మీడియా టుడే, ఆగస్టు26/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం వాస్తవ్యులు లలిత - చందర్; గీత - విక్రమ్ గౌడ్; సురేష్ ముదిరాజ్ - ప్రవళిక; రేష్మ - రాకేష్ మరియు మాదేశ్ - భవ్యశ్రీ ల వివాహ మహోత్సవాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అరుతడి పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి

### వ్యవసాయ శాఖ అధికారులకు కోరిన బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గోరిపెల్లి మల్లారెడ్డి

**మీడియా టుడే, ఆగస్టు 26/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రైతులకు అరుతడీ పంటలు వరి కాకుండా గోధుమ మొక్కజొన్న పత్తి వేరుశనగ మిర్చి కూరగాయలు పండించే రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపిన ఆత్మకూరు(ఎం) మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి గోరిపెల్లి మల్లారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పంటలపై పూర్తి అవగాహన ఉంటే సంవత్సరంలో ఎక్కువ ఆదాయం వస్తుంది అంతే కాకుండా భూమి సారాన్ని కాపాడడానికి మరియు మెరుగుపరచడానికి అరుతడీ పంటలు సహాయపడతాయి అలాగె ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు ఎకరం సోలార్ విద్యుత్ కంచె ఏర్పాటు చేయాలని వారు తెలిపారు.

## న్యూ రాజు చికెన్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

**మీడియా టుడే, ఆగస్టు26/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ మండల నాయకులు తవిటి రాజు, ప్రవీణ్ లు మూటకొండూర్ మండల కేంద్రంలో బుధవారం రోజు నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ రాజు చికెన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే మల్లేష్ , మాజీ వార్డు సభ్యులు ఎలిమినేటి మురళి,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, ఎన్ఎస్యూఐ మండల నాయకులు లోడి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## గుండా సాహితి-హరీష్ ల వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

**మీడియా టుడే, ఆగస్టు26/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన గుండా నీరజ -వెంకన్నల కుమార్తె అయిన గుండా సాహితి- హరీష్ గుప్తల వివాహం పాటిమట్ల ఎక్స్ రోడ్డు నందు గల డిపిఆర్ ఫంక్షన్ హాల్లో బుధవారం రోజు జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వధించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు.వీరివెంటా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కూరెళ్లలో మహిళా సమానత్వ దినోత్సవం

### ఉదయ్ హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో
### మహిళా రైతు కూలీలకు లంచ్ బ్యాగు బాక్సుల పంపిణీ కార్యక్రమం
### ఎరుకల ఉదయ్ భాస్కర్




**మీడియా టుడే, ఆగస్టు26/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
ప్రస్తుత సమాజంలో మహిళలు సామాజిక ఆర్థిక రాజకీయ కోణంలో ముందుకెళ్లాలని మహిళా చైతన్యం ఫరిడవిల్లే విధంగా ఉండాలని కోరుతూ ఎరుకల ఉదయ్ భాస్కర్ నిర్వహణలో తన తల్లిదండ్రులు ఎరుకుల కృష్ణమూర్తి- పద్మల గౌరవార్థం కూరెళ్ల గ్రామంలో లక్ష్మీ నరసింహా ఫంక్షన్ హాల్లో మహిళా సమానత్వ దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ కూడా లంచ్ బ్యాగు,బాక్సుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్య వక్తలు మాట్లాడారు. సర్పంచ్ గడ్డం ముత్తమ్మ,ఉప సర్పంచ్ రమేష్,వార్డు మెంబర్లు మరియు అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని వారి ప్రసంగాన్ని మహిళల పట్ల వారికి ఉండే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. అదే క్రమంలో గ్రామంలో ఉన్న మహిళలకి ఒక్కొక్కరిగా బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. తర్వాత హెల్పింగ్ హాండ్స్ వారి ఫౌండేషన్ కుటుంబీకులను గ్రామ పార్టీ అఖిలపక్ష నాయకులు, గ్రామ మహిళా సంఘం సభ్యులు అందరూ కూడా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మీలాద్ ఉన్ నబి వేడుకలు




**మీడియా టుడే,ఆగస్టు26/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో జలీల్పుర మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుక ఈద్ మిలాద్-ఉన్-నబీ సందర్భంగా భక్తి గీతాలు శాంతి సందేశాన్ని అందిస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ జలీల్పుర మసీదు నుండి ప్రారంభమై సమద్ చౌరస్తా, కుమ్మరి వాడ,నల్గొండ రోడ్డు మీదుగా అంబేద్కర్ చౌరస్తా నుండి జలీల్పుర వరకు కొనసాగింది . ర్యాలీలో చిన్న పిల్లలతో సహా వృద్ధులు పాల్గొని నారే తక్ బీర్ అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సభ ప్రాంగణంలో ప్రముఖ న్యాయవాది అబ్దుల్ రహీం,జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ,మస్జీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచ మానవులకి శాంతి సందేశాన్ని ఇచ్చారని, ఇస్లాం అనేది శాంతి అని ఆనాడు మొహమ్మద్ ప్రవక్త చెప్పారని ఇస్లాం మతం కాదని శాంతి సందేశం అని వారు ఈ సందర్భంగా అన్నారు. ప్రతి పౌరుడు శాంతి ద్వారా మతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించాలని మహమ్మద్ ప్రవక్త సూత్రాలను ప్రతి పౌరుడు పాటించాలని ప్రవక్త సన్మార్గంలో నడవాలని ప్రపంచ మానవులకి మహమ్మద్ ప్రవక్త ఆదర్శమని అన్నారు. యువత వారి అడుగుజాడల్లో ప్రయాణించాలని వారు కోరారు. ఈ రోజుల్లో మానవియత విలువలు కనుమరుగు అయ్యాయి అని మానవ విలువలను కాపాడి ప్రపంచ శాంతికి తోడ్పాటు అందించే విధంగా అందరూ జీవించాలని వారు కోరారు. అదేవిధంగా పోలీస్ శాఖ వారి నుండి ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినందుకు టౌన్ సిఐ రమేష్ ని మరియు ఇతర పోలీసు అధికారులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బుర్హాన్,బట్టు రామచంద్రయ్య, గౌరవాధ్యక్షుడు ముష్టక్ చౌదరి, ఉపాధ్యక్షుడు ముస్తఫా ఖాద్రి, షకీల్, కార్యదర్శి కాజం అహ్మద్, జాయింట్ సెక్రెటరీ ఇక్బాల్ అహ్మద్, గఫర్ చౌదరి, సాదిక్ అలీ,సలవుద్దీన్, అమీరుద్దీన్, కోశాధికారి రహీముద్దీన్, ఉస్మాన్,జర్నలిస్ట్ షానూర్ బాబా, జర్నలిస్ట్ ఇంతియాజ్,జర్నలిస్ట్ సుజావద్దీన్, ఫహీం, గౌస్, టూఫీక్, ఖాదర్, సైఫులహ్, అఫ్రోజ్, ఇల్యాస్,సమీర్, జలీల్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న నలుగురు అరెస్ట్




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 25 :** ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ కు చెందిన నలుగురు యువకులు గంజాయి తాగడానికి అలవాటు పడడమే కాకుండా జర్నలిస్టు కాలనీకి చెందిన సమీర్ అనే వ్యక్తి నుండి గంజాయిని కొనుగోలు చేసి ఆర్మూర్ లోని యువతకు చిన్నచిన్న ప్యాకెట్ల రూపంలో అమ్ముతూ లాభపడుతున్నారు. ఇదే క్రమంలో బుధవారం తేది: 26-08-2026 నాడు ఉదయం 11 గంటలకు, అ నలుగురు యువకులు ఆర్మూర్ నగర శివారులో గల నిర్మానుష్య వెంచర్ యందు గంజాయిని అమ్మడానికి తెస్తున్నారని సమాచారం మేరకు అ ప్రదేశానికి వెళ్లి వారిని పట్టుకుని విచారించగా, గంజాయిని తలా కొంత పంచుకోవడానికి ఇక్కడికి వచ్చామని వారి నేరం ఒప్పుకున్నారు. అ నలుగురిలో ఇద్దరు గతంలో కూడా గంజాయి కేసులో పట్టుబడి జైలుకు వెళ్లారు. అ సమయంలో నేరస్తుల వద్ద నుండి ఒక కిలో 70 గ్రాముల గంజాయిని అలాగే వారి వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనపరచుకోని వీరిపై కేసు నమోదు చేయడం జరిగింది. నేరస్తులు ఏ 1 షేక్ సోఫియాన్ తండ్రి సమీర్ వయస్సు 25 సం. వృత్తి బొలెరో డ్రైవర్, ఎ 2 మహమ్మద్ అంజద్ అలీ తండ్రి కీశే: మహమ్మద్ అలీ వయసు 26 సం. వృత్తి సెంట్రింగ్ వర్క్, ఎ 3 సల్మాన్ హైమద్ తండ్రి యూనుస్ హైమద్ వృత్తి ఆటో డ్రైవర్, ఎ 4 రాథోడ్ రసూల్ తండ్రి రమేష్ వయస్సు 23 సం. వృత్తి బార్ టెండర్ ఈయన పాలసీ తాండ ఆదిలాబాద్ కు చెందిన వ్యక్తి ఈ నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# పేదింటి ఆడబిడ్డ వివాహానికి బీర్ల ఫౌండేషన్ ఆర్థిక చేయూత



**మీడియా టుడే, ఆగస్టు26/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన పంజాల లక్ష్మీ - కీర్తిశేషులు రాములు కుమార్తె మమత వివాహానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య 5,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఆడబిడ్డల వివాహాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రభుత్వ విప్ శాసన సభ్యులు ఐలయ్యకి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్యకి మమత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,ఆత్మకూరు మాజీ సర్పంచ్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్,మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి దిగోజు నరసింహ చారి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ఎద్దు వెంకన్న, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే మల్లేష్, మాజీ పల్లెపహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎగ్గిడి యాదగిరి, ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్,ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షులు యాస సుభాష్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు బత్తిని నరసింహ, బూడిద రామకృష్ణ, బత్తిని చందు,తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఘనంగా అన్నదానం

### ఎల్లమ్మబండ ఖాజానగర్‌లో కార్యక్రమం ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ




**కూకట్‌పల్లి, ఆగస్టు 26 (మీడియా టుడే ప్రతినిధి):** ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబీపర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఖాజానగర్‌లో అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ, సోదరభావం, మానవత్వం, కరుణ, శాంతి వంటి విలువలు సమాజానికి ఆదర్శమన్నారు. సర్వమానవ సమానత్వం, శాంతి స్థాపనే లక్ష్యంగా సాగిన ప్రవక్త బోధనల నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలని కోరారు. రంజాన్, బక్రీద్ అనంతరం ముస్లింలు ఘనంగా జరుపుకునే పర్వదినాల్లో మిలాద్ ఉన్ నబీ ముఖ్యమైనదని గాంధీ పేర్కొన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లోని రబీ-ఉల్ అవ్వల్ మాసం 12వ రోజున ప్రవక్త మహ్మద్‌ను స్మరించుకుంటూ ఈ వేడుకలను నిర్వహిస్తారని తెలిపారు. ఆయన బోధించిన మానవత్వం, సోదరభావం, శాంతి సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు పశువుల బీమా సదుపాయం




**చిలుకూరు, ఆగస్టు 26 (మీడియా టుడే ప్రతినిధి):** సంఘం డెయిరీ వారి ఆధ్వర్యంలో కొత్తచిలుకూరు పాల సేకరణ కేంద్రం ద్వారా పాలు పోసే రైతులకు పశువుల బీమా చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు రమేష్ సెంటర్ నిర్వాహకులు తెలిపారు. ఈ బీమా రైతులకు భద్రత కల్పించేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రమాదవశాత్తు గేదెలు చనిపోయినప్పుడు రైతులకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా ఈ ఇన్సూరెన్స్ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రస్తుతం సుమారు రూ.70 వేల విలువైన గేదెకు బీమా మొత్తం రూ.1,700 కాగా, అందులో రైతు రూ.1,050 చెల్లిస్తే బీమా చేయనున్నట్లు వెల్లడించారు.కావున పాడి రైతులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ అవకాశం అందరికీ అందుబాటులో ఉందని, లోన్‌లో ఉన్న గేదెలకు కూడా బీమా చేయించుకునే అవకాశం ఉందని తెలిపారు.

# నేరేడుచర్ల మండల కేంద్రం లో సాగు నీరు కోసం బిఆర్ఎస్ పార్టీ రైతు ధర్నా

### రైతులేం పాపం చేశారు.. సాగు నీరెందుకివ్వరు

### బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు.



**సూర్యాపేట / నేరేడుచర్ల మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 26.** ఎల్నినో తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువు సాగు నీరు ఎందుకు ఇవ్వరో ఉత్తమ్ బహిరంగంగా చెప్పాలిసాగర్ ఎడమ కాలువ పరిధిలోని రైతులు ఏం పాపం చేశారో సాగునీరు ఎందుకివ్వరో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బహిరంగంగా తెలపాలని టిఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. సాగర్ ఎడమ కాలువ ద్వారా సాగు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండలాలకు చెందిన బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలసి నిర్వహించిన రైతు మహా ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సాగర్ జలాశయంలో 510 అడుగుల నీటి సామర్థ్యం ఉన్నప్పుడే రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా బిఆర్ఎస్ పాలనలో అలనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సాగునీరు విడుదల చేసిన విషయం మరిచిపోరాదన్నారు. సాగర్ ఎగువనున్న ప్రాజెక్టులు అన్నీ నిండి వరద ప్రారంభమై 535 అడుగులకు చేరినప్పటికీ నీటిని విడుదల చేయక పోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా ఎడమ కాలువ పరిధిలో లక్ష ఎకరాలకు పైగా వరి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నీటి విడుదల చేయక పోవడంపై రాష్ట్ర ప్రభుత్వం వద్ద స్పష్టమైన సమాధానం ఉందా ? ఉంటే ఆ శాఖ మంత్రి ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. మరోపక్క పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్ర పాలకులు జల దోపిడీకి పాల్పడుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఆంధ్ర పాలకులకు బానిసలుగా మారారని ఆరోపించారు. ఒప్పందం ప్రకారం సాగర్ శ్రీశైలం జలాశయం లలో మిగులు జలాలను మాత్రమే పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించే హక్కు ఉందని ఈ విషయం కాంగ్రెస్ పాలకులకు తెలిసినట్టుగా లేదని ఎద్దేవా చేశారు. వరుణ యాగాలు చేస్తే బూడిద వస్తుందని కానీ, వర్షం కురవదని విమర్శించారు. తాగు నీటి విడుదల విషయమై బిఆర్ఎస్ పార్టీ చేస్తున్నది రాజకీయ ఆరోపణలు కావని కేవలం రైతుల ప్రయోజనాలను ఆశించి తాము ప్రభుత్వాన్ని మేల్కొల్పాలని ఉద్దేశంతో ధర్నాలు చేస్తున్నా మన్నారు. మూడు మండలాల నుండి భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి ఎస్సైలు గోపాల్ రెడ్డి, నరేష్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అరబండి సురేష్ బాబు, కిష్టిపాటి అంజిరెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నాగండ్ల శ్రీధర్, కడియం వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, బీఆర్ఎస్ పట్టణ, మండల మాజీ ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, యల్లబోయిన లింగయ్య, మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ్య, నాయకులు ఇనపాల పిచ్చిరెడ్డి, రాపోలు నవీన్, ఇంజమూరి రాజేశ్, చిట్యాల శ్రీను, పంగ శ్రీను, భరత్, అంజిరెడ్డి, రాం సైదులు, మేళ్లచెరువు వెంకటరమణ, గడ్డిపల్లి సర్పంచ్ మాశెట్టి శ్రీహరి, బిల్లా వెంకటేశ్వర్లు, అనంత్ కరుణాకర్, రాం మధు, నందిపాటి సత్తయ్య, పొలంపల్లి వీరాంజనేయలు, చందా సైదిరెడ్డి, ఎసిరెడ్డి బుచ్చిరెడ్డి. సుందరి గణేష్, దొంతిరెడ్డి మధు, ప్రసాద్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# సబేరా కాలనీలో ఘనంగా మిలాద్ ఉన్--నబి వేడుకలు

### - ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం



**ఉప్పల్, ఆగస్టు 26 (మీడియా టుడే మేడ్చల్ బ్యూరో):** ఇస్లాం మత ప్రవక్త హజరత్ మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే మిలాద్--ఉన్--నబి పర్వదిన వేడుకలు కేసీఆర్ నగర్ సబేరా కాలనీలో ఘనంగా నిర్వహించారు. ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ సాదిక్, మహమ్మద్ అశ్వక్, మజార్, ఫారోక్, జాంగిర్ ఖాన్, సత్తార్, లియాక్, అక్బర్, నూర్, గౌస్, మునీర్ సుభాని, అస్కర్, అయసన్‌తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల పూర్తికై, మూసీ మురికి నీళ్లకు ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలకై ఊరు వాడై కదులుదాం

### ప్రభుత్వం నుండి నిధుల సాధనకై సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రను, మహాధర్నాను జయప్రదం చేయండి

### సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు



**మీడియా టుడే, ఆగస్టు26 /ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:** ప్రాజెక్టుల పూర్తికై,మూసీ మురికి నీళ్లకు ప్రత్యామ్నాయంగా గోదావరి జలాల సాధనకై ఊరు వాడై కదులుదామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. ప్రభుత్వం నుండి నిధుల సాధనకై సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 29, 30,31తేదీలలో నిర్వహిస్తున్న పాదయాత్రను 31న మహాధర్నాలో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. బుధవారం రోజున పోచంపల్లి పట్టణ కమిటీ సమావేశం నిర్వహించిన అనంతరం భువనగిరి చౌరస్తా వద్ద మరియు పిల్లాయపల్లి గ్రామాలలో " పాద యాత్ర పోస్టర్ " ను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ జిల్లాలో సాగు త్రాగునీటి కోసం ఎంతో కీలకమైన బస్వాపూర్, గంధమల్ల చర్లగూడెం లాంటి బహులార్ధక సాధక ప్రాజెక్టుల నిధుల కొరత వల్ల ఏళ్ల తరబడి పనులు పెండింగ్లో ఉన్నవని తెలిపారు.ఈ ప్రాజెక్టులను తగిన నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేసి జిల్లా ప్రజల సాగు,త్రాగునీరు సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. పిల్లాయపల్లి కాల్వకు నిధుల విడుదలలో తీవ్ర జాప్యం వల్ల పనులు అర్ధంతారంగా ఆగిపోయాయని అన్నారు. పిల్లాయపల్లి కాల్వ పెండింగ్ పనులను పూర్తి చేయాలని అన్నారు. కాళేశ్వరం నీటిని శామీర్ పేట చెరువునులోకి తెచ్చి మిని రిజర్వాయర్ చేసి అక్కడి నుండి ఏదిలాబాద్ ద్వారా ఫిలాయపల్లి కాల్వలోకి గోదారి జలాలను అందించాలని కోరారు. ఇప్పటికే మూసీ మురికి నీళ్ల వల్ల మండల ప్రజలు అనేక అనారోగ్యాల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మురికి నీళ్ళకు బదులుగా గోదావరి జలాలను అందించాలని డిమాండ్ చేశారు.గోదావరి జలాల సాధనకై, ప్రాజెక్టుల, కాల్వల పూర్తి కోసం పాదయాత్రలో, మహా ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, మండల కమిటీ సభ్యులు పత్తి బిక్షపతి, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య,గూడూరు రాంరెడ్డి, భేతి కమలమ్మ, పొన్నమోని కృష్ణ,నాయకులు అలీ,మల్లారెడ్డి, చామరగుండ్ల నారాయణ రైతులు పెరుమాండ్ల దానయ్య బాలయ్య ఈశ్వరయ్య నరసింహ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.


# 22ఏ రద్దు చేయకపోతే సచివాలయం ముట్టడిస్తాం

### హరీష్ రావు -22ఏ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ

### - అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం

### 22ఏ రద్దు చేయకపోతే ఉరివేసుకునేందుకైనా సిద్ధం: మాధవరం కృష్ణారావు

### 70 వేల మెజార్టీతో గెలిపించిన ప్రజల కోసం చివరి వరకు పోరాడతా: మాధవరం




**కూకట్‌పల్లి, ఆగస్టు 26 (మీడియా టుడే):** కూకట్ పల్లి నియోజకవర్గం వసంత నగర్ డివిజన్ ఎన్.ఆర్.ఎస్.ఏ కాలనీ కమ్యూనిటీ హాల్ లో22ఏ భూముల సమస్యపై కాలనీవాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాప్రతినిధుల సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, లోక్ సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ, మల్కాజ్గిరి బిఆర్ఎస్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పాలన ప్రజల కోసం జరిగితే, కాంగ్రెస్, రేవంత్ రెడ్డి పాలన భూముల చుట్టూ తిరుగుతుందని ఆరోపించారు. రాత్రికి రాత్రే కోట్ల ఎకరాల భూములు 22 ఏ నుంచి తొలగించడానికి దరఖాస్తులు పెట్టుకోమని అంటున్నారని దరఖాస్తులు చేసుకున్న తర్వాత వాళ్ళ ఫోన్ నెంబర్ తీసుకొని బేరాలు చేయడానికి చూస్తున్నారని, 30% కమిషన్ మీద 22ఏ నుంచి భూములను తొలగించేందుకు బేరాలు చేస్తున్నారని అన్నారు. మర్డర్ చేసి సారీ చెబితే అయిపోతుందా అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు 22 ఏ, హైడ్రా పేరుతో గుండెల మీద చెయ్యి వేసుకుని భయంతో నిద్రపోతున్నారని రాష్ట్రంలో ఉన్న భూములు అన్ని అమ్ముకుంటే బొంద పెట్టటానికి కూడా భూములు మిగలవని హరీష్ రావు అన్నారు. విద్యాసంస్థలు హాస్పటలకు స్కూళ్లకు యూనివర్సిటీలకు భూములు ఇవ్వాల్సిన రేవంత్ రెడ్డి విద్యాసంస్థల భూములను నమ్ముకుంటున్నారని ఆరోపించారు ప్రజలకు భూములు ఇవ్వాల్సిన ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల భూములు ఆన్ సైడ్ భూములను లాక్కొని వ్యాపారవేత్తలకు అప్పగిస్తున్నారని తన తమ్ముడికి వందలకోట్ల భూములను కట్టబెట్టారని ఆరోపించారు. 22ఏ పేరుతో ఆందోళన చేస్తున్న వారిని కించపరుస్తున్నారని కబ్జాదారులు ధర్నా చేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారని అన్నారు. సర్వే నెంబర్ 145, 163లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారు ఏడుపదులు వయసు కలిగిన వయోవృద్ధులు కబ్జా దారుల, ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న వారి భూములు లాక్కోవడానికి చూస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ హయాంలో గజం భూమి అమ్మలేదు, రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత లక్ష కోట్ల విలువ చేసే భూములు అమ్ముకున్నారని హరీష్ రావు ఆరోపించారు. విదేశాల్లో ఉన్నవారు సైతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చూసి ఇక్కడ పెట్టుబడులు పెట్టకుండా విదేశాల్లోనూ షేర్ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతున్నారని అన్నారు. వచ్చే నెల 7వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయని 22ఏ పై అసెంబ్లీని స్తంభింప చేస్తామని అన్నారు గత ఏడాది పొంగిలేటి ప్రతిపక్షం పై బాంబులు వేస్తామని చెప్పి ఇప్పుడు ప్రజలపై 22ఏ పేరుతో బాంబు వేసారని హరీష్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి భూములు అమ్ముకోవడం తప్ప ఏం చేస్తలేదు, హెచ్ సియు భూములు, పాలిటెకినీకె ను ప్రైవేట్ పరం చేసే కాలేజీ భూములను అమ్ముకునేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే 22ఏ రద్దు చేయకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని, సచివాలయం ముట్టడిస్తామని హరీష్ రావు హెచ్చరించారు.అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంపై కాంగ్రెస్ ప్రభుత్వం పగబట్టింది, తనపై కోపం ఉంటే చంపేయండి చావటానికి సిద్ధంగా ఉన్నానని మాధవరం కృష్ణారావు అన్నారు. 22ఏ రద్దు చేయకపోతే ఉరివేసుకొని చావటానికి తన సిద్ధంగా ఉన్నానని మాధవరం కృష్ణారావు అన్నారు. 70 వేల మెజార్టీతో గెలిపించిన నా ప్రజల కోసం చావటానికి సిద్ధమని భావోద్వేగాన్ని గురయ్యారు. తనపై కోపంతో ప్రోటోకాల్ కూడా పాటించడం లేదని, పోలీసుల సైతం తనను పట్టించుకోవటం లేదని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేసి సిఎంసి, ఎంఎంసి, జిహెచ్ఎంసి లో చేర్చారని ఆరోపించారు. అనంతరం జయప్రకాశ్ నారాయణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆస్తులను, హక్కులను కాపాడటమే ప్రధాన బాధ్యత అని, ధర్మంగా, నిజాయితీగా భూములు కొనుక్కున్న మధ్యతరగతి వర్గాలు, సామాన్య పౌరుల ఆస్తులను “22ఎ” నిషేధిత జాబితా కింద చేర్చడం కరెక్ట్ కాదని పేర్కొన్నారు.వసంత నగర్, భగత్ సింగ్ నగర్, సర్దార్ పటేల్ నగర్, సిబిసిఐడి కాలనీ, ఎన్ఆర్ఎస్ఏ కాలనీలలో దశాబ్దాల క్రితం అన్ని చట్టబద్ధమైన పద్ధతులను పాటించి, కష్టపడి సంపాదించిన డబ్బులతో ఇళ్ల స్థలాలు కొనుక్కున్న సుమారు 2,000 పైగా కుటుంబాలు, బాధితులు ఉన్నారని తెలిపారు.కాలనీలో దేశ రక్షణ, కమ్యూనికేషన్ వ్యవస్థల కోసం శ్రమించిన ఉద్యోగులు కొనుక్కున్న ప్లాట్లను కూడా 40 ఏళ్ల తర్వాత ఇలా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. జూన్ 17వ తేదీన ముఖ్యమంత్రి గారికి, రెవెన్యూ మంత్రి గారికి, రెవెన్యూ ప్రధాన కార్యదర్శికి, జజూూా కి 1958 నుండి జరిగిన లిటిగేషన్ వివరాలు, చట్టబద్ధమైన ఉత్తర్వులు, అన్ని రకాల నోట్లను సవివరంగా లేఖ ద్వారా పంపినట్లు తెలిపారు. పత్రికలు/మీడియా వారు కూడా ఈ విషయాలన్నింటినీ లోతుగా పరిశీలించి పరిశోధన చేసి, ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. నిజాయితీపరుల ఆస్తులను వెంటనే “22ఎ” నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, రవీందర్ రెడ్డి, బాబురావు, సబిహ బేగం, ముద్దం నరసింహ యాదవ్, మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు , మాజీ మంత్రివర్యులు హరీశ్‌రావు గారు , లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ గారు సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రజాప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు.ఎన్నో ఏళ్లుగా పట్టా భూముల్లో నివసిస్తున్న ప్రజల ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. భూసమస్యపై ప్రజల తరపున ఉధృతమైన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూదందాకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ.. ప్రజల భూముల విషయంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ప్రజలకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే ప్రజల కోసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తాను ఆమరణ నిరాహార దీక్ష కు సిద్ధమని హెచ్చరించారు. ప్రజల ఆస్తులను కాపాడేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు తాగునీరు, విద్యుత్, మౌలిక వసతులు, పార్కులు, రహదారులు, ప్రజా రవాణా వంటి అనేక సదుపాయాలు కల్పించామని నాయకులు పేర్కొన్నారు. కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేశామని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా ఉన్న భూములను నమ్ముకోవడంపైనే దృష్టి సారిస్తోందని విమర్శించారు.22ఏ భూముల విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే రానున్న రోజుల్లో పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ప్రజల ఆస్తులను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే 22ఏ నిర్ణయాన్ని పునఃపరిశీలించి, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లోక్ సత్తా అదినేత జయ ప్రకాష్ నారాయణ్ మాట్లాడుతూ ప్రభుత్వం అంటే ప్రజలకు అండగా ఉండాలని అంతే కానీ ప్రజలకు గుది బండగా మారకూడదు అని అన్నారు..అన్ని ఆధారాలతో ఉన్న ఈ భూములను ఎలా 22ఎ లో చేర్చుతారు... ఇదీ నిజంగా ప్రజలను ఇబ్బంది పెట్టడమే అని ఆవేదన వ్యక్తం చేశారు....అంతే కాకుండా అధికారులు కూడా ఇవన్నీ చూసి చూడనట్లు ఉండటం దారుణమైన విషయం అని ప్రభుత్వం ఈ నిర్ణయం మార్చుకునే వరకు ప్రజల పక్షాన పోరాడతా ము అని అన్నారు...ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు, మీూూ మాధవరం కృష్ణారావు గారు ,లోక్ సత్తా అదినేత జయ ప్రకాష్ నారాయణ్,రాగిడి లక్ష్మారెడ్డి,మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు గారు, సబేహా గౌసుద్దీన్, పగడాల శిరీషా బాబు రావు, ముద్దం నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగా రావు మరియు శేర్లింగంపల్లి నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# జిల్లా పోలీస్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం ఏకగ్రీవం



**నారాయణఖేడ్, ఆగస్టు 26:** సంగారెడ్డి జిల్లా పోలీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని 13 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, సిబ్బంది మధ్య సమన్వయంతో అసోసియేషన్ కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎ. జనార్ధన్, ఉపాధ్యక్షులుగా బి. రమేష్, బి. నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎం. రాజారామ్, సహాయ కార్యదర్శిగా జి. సంతోష్ కుమార్, కోశాధికారిగా కూన రమేష్,కార్యవర్గ సభ్యులుగా అబ్దుల్ కరీమ్, టి. వెంకటేశం, పి. అరుణ కుమారి, అంగోత్ రమేష్, మహమ్మద్ ముజామిల్, జి. శ్రీనివాస్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. పోలీసు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నూతన కార్యవర్గం కృషి చేస్తుందని తెలిపారు. సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ, అందరి సహకారంతో అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు పోలీసు సిబ్బంది అభినందనలు తెలిపారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ నూతన కార్యవర్గ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు.

# నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల

సూర్యాపేట మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 26



తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ ఎడమ కాలువకు అధికారులు బుధవారం 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కాలువ పరిధిలోని చెరువులు, కుంటలను నింపుకొని తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. కొంతకాలంగా కాలువలో నీరు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు నీటి విడుదలతో ఉపశమనం లభించింది. దీంతో పరివాహక ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి

మీడియా టుడే ప్రతినిధి



నిజామాబాద్ జిల్లా ఆగస్టు 25 : ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామానికి చెందిన కత్తుల చిన్నస్వామి తండ్రి మల్లేష్, వయసు 43 సంవత్సరాలు, కులము ముదిరాజ్ వృత్తి కూలి అతను తేదీ: 24-08-2026 నాడు సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో తన యొక్క టీవీఎస్ జూపిటర్ మోటార్ సైకిల్ ను రిపేర్ చేయించుకోవడానికి ఆర్మూర్ కు వెళుతుండగా ఆర్మూర్ అంకాపూర్ మట్టి రోడ్డు లోని గుండేటి మహిపాల్ యొక్క వ్యవసాయ భూమిలో ఉన్న బావిలో ప్రమాదవశాత్తు పడిపోయి చనిపోయాడని బుధవారం ఉదయం 9:30 గం. బయటపడిందని మృతుని భార్య కత్తుల లావణ్య ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# ఎమ్మెల్యే, ఎంపీ లను మర్యాదపూర్వంగా కలిసిన శ్రీ మత్స్యగిరి గుట్ట నూతన పాలకమండలి సభ్యులు

మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 26





యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన పాలకమండలి చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ ధర్మకర్తలు, ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తపల్లి వెంకటయ్య బుధవారం రోజు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాదులోని అతని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి స్వామివారి ప్రసాదం అందజేసి స్వామివారి ఆశీస్సులతో వారిని ఆశీర్వచనం చేశారు. అనంతరం భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్వామివారి ప్రసాదం అందజేసి ఆలయ అర్చకులు స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన ధర్మకర్తలు దేవస్థానం ఈవో కొత్తపల్లి వెంకటయ్య అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్‌లో ఘనంగా శ్రీ మహాంకాళి శ్రీ పోచమ్మ దేవతల ప్రతిష్ఠా మహోత్సవం

**హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**అమ్మవార్లను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ యెగ్గ మల్లేశం**



నాగోల్, ఆగస్టు 26(మీడియా టుడే ప్రతినిధి మేడ్చల్ బ్యూరో): నాగోల్ డివిజన్-29 పరిధిలో శ్రీ మహాంకాళి, శ్రీ పోచమ్మ దేవతల నూతన ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ పవిత్ర వేడుకకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు.స్వామివారి పర్యవేక్షణలో...పుష్పగిరి పీఠాధీశ్వరులు అభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామివారి పర్యవేక్షణలో ఈ ప్రతిష్ఠా కార్యక్రమం వేదమంత్రోచ్చారణల మధ్య కన్నులపండువగా సాగింది.ప్రజల సుఖసంతోషాలే ధ్యేయం:ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి... రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ యెగ్గ మల్లేశం, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్,ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మిలాద్-ఉన్-నబి కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



నిజామాబాదు ఆగస్టు 26 (మీడియా టుడే ప్రతినిధి): నిజామాబాద్ నగరంలోని ఖిల్లా రోడ్‌లో జూబ్లీ హోటల్ వద్ద నిర్వహించిన మిలాద్-ఉన్-నబి కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...ప్రవక్త మహమ్మద్ చూపిన శాంతి, సోదరభావం, మానవతా విలువలు సమాజానికి ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో, సోదరభావంతో జీవించాలని ఆకాంక్షించారు. మత సామరస్యం, పరస్పర గౌరవం, ఐక్యతను మరింత బలోపేతం చేయడమే సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి, రామకృష్ణ, కార్పొరేషన్ చైర్మన్లు, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ ,స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం జిల్లా కన్వీనర్ బంటు సైదులు కు ఘన సన్మానం



మిర్యాలగూడ, ఆగస్టు 26 (మీడియా టుడే):

తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలకంఠం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బోయిని శ్రీనివాస్ లు, బంటు సైదులను నల్లగొండ జిల్లా కన్వీనర్‌గా నియమించడం జరిగింది. ఈ నియామకాన్ని పురస్కరించుకుని బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ముదిరాజ్, బీసీ సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు బంటు సైదులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పై ఉన్న ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు నీలకంఠం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బోయిని శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో ముదిరాజ్ జర్నలిస్టులను ఏకం చేసి, రెండు జిల్లాలకు అధ్యక్షులు, కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ముదిరాజ్ సంఘం యువజన అధ్యక్షుడు, మిర్యాలగూడ బిజెపి పార్టీ వన్ టౌన్ అధ్యక్షుడు బంటు గిరి, బిజెపి వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి కొంగరి వెంకటరమణ పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యుడు, బిజెపి వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి మూలరాజిరెడ్డి రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యుడు, బిజెపి వన్ టౌన్ ఓబీసీ పట్టణ అధ్యక్షుడు బొట్టు సోములు ముదిరాజ్, సీనియర్ జర్నలిస్టు నక్క శ్రీను, బీసీ సంఘం మిర్యాలగూడ పట్టణ బీసీ జేఏసీ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి దాతృత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

**పేద విద్యార్థినికి ఉన్నత చదువుకు అండగా నిలిచారు**

**బి.పీ.ఎడ్ కోర్సు మొదటి సంవత్సరం ఫీజు కోసం రూ.32,000/- రూపాయల చెక్కు అందజేత**

**కోర్సు పూర్తయ్యే వరకు పూర్తి అండగా ఉంటానని హామీ**



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 26): నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్ల గ్రామానికి చెందిన కొంగరి గౌరమ్మ, బాలస్వామి దంపతుల కుమార్తె అయిన రేవతి బి.పీ.ఎడ్ కోర్సులో సీటు సాధించింది,అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా కళాశాల ఫీజు చెల్లించడం కష్టంగా మారింది. విషయం తెలుసుకున్న మర్రి జనార్దన్ రెడ్డి విద్యార్థిని రేవతి ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా బి.పీ.ఎడ్ కోర్సు మొదటి సంవత్సరం ఫీజును మాజీ ఎమ్మెల్యే శ్రీ మర్రి జనార్దన్ రెడ్డి తన స్వంత నిధులు 32,000/- రూపాయల చెక్కును అందజేసి అండగా నిలిచారు.విద్యార్థిని రేవతి కోర్సును విజయవంతంగా పూర్తి చేసే వరకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ పూర్తి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ"పేదరికం ఏ విద్యార్థి కలలకు అడ్డంకి కాకూడదు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఏ ఒక్కరి చదువు ఆగిపోకూడదన్నదే నా ఆకాంక్ష. చదువుకోవాలనే తపన ఉన్న ప్రతి పేద విద్యార్థికి నా వంతు సహాయం అందిస్తాను. రేవతి తన కోర్సును విజయవంతంగా పూర్తి చేసి, మంచి భవిష్యత్తును నిర్మించుకునే వరకు అండగా ఉంటాను." అని తెలిపారు.పేద విద్యార్థుల విద్యకు ఆర్థిక సహాయాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తున్న మర్రి జనార్దన్ రెడ్డి కి విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర్.టీఎస్ - గణేష్ నిమజ్జనం సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి**

**వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి**

**నిమజ్జనం పాయింట్ల వద్ద గజ ఈతగాళ్లు,ఎస్డిఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచాలి**

**కాల్వొడ్డు మున్నేరు,ప్రకాష్‌నగర్,తీర్థాల వద్ద గణేష్ నిమజ్జనం ప్రాంతాలు పరిశీలన**



మీడియా టుడే ఖమ్మం ఆర్సి

ఖమ్మం : ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు. ప్రజలకు,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు.ఖమ్మం రూరల్ మండలం తీర్థాల వద్ద ఆకేరు నది పరిసరాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనానికి అనువైన ప్రదేశం, నీటి మట్టం, రహదారి మార్గాలు, వాహనాల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,పోలీసు అధికారులు, స్తంభాద్రి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు మున్నేరు, ప్రకాష్‌నగర్ వద్ద నీటి మట్టాన్ని, గణేష్ నిమజ్జనానికి ఉన్న అవకాశాలను పరిశీలించారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని,నిమజ్జనం ప్రదేశాలను సమగ్రంగా పర్యవేక్షించి ప్రజలకు అనువుగా తుది నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ..వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలిగణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, తగినంత లైటింగ్, బ్యారికేడ్లు, తాగునీటి సరఫరా, మొబైల్ టాయిలెట్లు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు.నిమజ్జనం పాయింట్ల వద్ద గజ ఈతగాళ్లను, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన రక్షణ పరికరాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో నీటి లోతు, ప్రవాహ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని, ప్రధాన మార్గాల్లో పోలీసు సిబ్బందిని అందు బాటులో ఉంచాలని అన్నారు.భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ప్రజలు,ఉత్సవ కమిటీలు సహకరించి, ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ, సంయమనం పాటించాలని కలెక్టర్ కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు,రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో పూర్తి స్థాయిలో సమన్వయంతో సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రామాంజనేయులు, ఇరిగేషన్ సీఈ వసంతి,ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు,ఏసిపి లు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి,ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచందర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పాలనను ప్రజా హక్కులకు తీవ్ర విఘాతం

**రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించాలి ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్**

**ఖమ్మం సి ఎల్ సి 18వ మహాసభ ప్రారంభం.**




ఖమ్మం బుధవారం ఆగస్టు 26: ఖమ్మం పట్టణంలోని స్థానిక టి పి టి ఎఫ్ కార్యాలయంలోని అమరుడు రామనాథం ప్రాంగణం మీటింగ్ హాలులో సి ఎల్ సి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎస్ ఉపేందర్ అధ్యక్షతన పౌర హక్కుల సంఘం 18వ మహాసభలు ప్రారంభమయ్యాయి. సభలో ప్రొఫెసర్ లక్ష్మణ్, ఎన్ నారాయణ లు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల స్వేచ్ఛకు, హక్కులకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు, పాలకుల విధానాలు, ప్రజా వ్యతిరేక చర్యలు కారణంగా ఈ హక్కులు అనేక సందర్భాల్లో ఉల్లంఘనకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల స్వేచ్ఛను, బావ ప్రకటనా హక్కును, ప్రశ్నించే హక్కును, ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు.హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందని మహాసభ పిలుపునిచ్చింది.

# డీప్‌సైడ్ బ్లాక్ కోసం కృషి చేసిన డిప్యూటీ సీఎం భట్టికి ఎమ్మెల్యే పాయం కృతజ్ఞతలు

**- మణుగూరు అభివృద్ధికి డీప్‌సైడ్ బ్లాక్ కీలకం: ఎమ్మెల్యే**



మణుగూరు, ఆగస్టు 26(మీడియా టుడే)

సింగరేణి ఓసీ-2 డీప్‌సైడ్ బ్లాక్ సింగరేణి సంస్థ పరిధిలోకి వచ్చేలా ప్రత్యేక చొరవ తీసుకుని కృషి చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా డీప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణి పరిధిలోకి తీసుకురావడంలో భట్టి విక్రమార్క చూపిన ప్రత్యేక శ్రద్ధ, చొరవను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించి, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.మణుగూరు ప్రాంతానికి కీలకమైన సింగరేణి ఓసీ-2 డీప్‌సైడ్ బ్లాక్ సింగరేణి పరిధిలోకి రావడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. మణుగూరు, పినపాక నియోజకవర్గంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధికి ఈ నిర్ణయం దోహదపడుతుందని పేర్కొన్నారు.సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మణుగూరు ప్రాంతంలో మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత కల్పించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. పినపాక నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ సహకారంతో మణుగూరు ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## మల్కాజిగిరిలో శ్రీ ఉమా మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

**హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**మల్కాజిగిరి, ఆగస్టు 26(మీడియా టుడే మేడ్చల్ బ్యూరో):** మల్కాజిగిరిలోని శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న మరకత లింగ సహిత దేవతా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలకగా, ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వాహకులు ఎమ్మెల్యేకు వివరించారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆడపడుచు పెళ్లి కానుక అందజేత

**ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి**

**వివాహా వేడుకలలో పాల్గొని పెళ్లి కానుక అందజేత**





**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 26**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన కంబాలపల్లి పద్మ శంకర్ యాదవ్ ల కుమార్తె అనుజ వివాహా మహోత్సవ వేడుకలు ఎస్వీఎస్ కన్వెన్షన్ హాల్ అనాజిపురంలో జరిగిన వివాహా మహోత్సవ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందచేసే ఆడపడుచు పెళ్లి కానుక 10,000/- రూపాయలు పెళ్లికూతురు కుటుంబ సభ్యులకు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహా మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సరిగ్గా రేపు ఒక గ్రామానికి చెందిన కందుల భాస్కర్ సోదరి కందుల అలివేలు వివాహ మహోత్సవం సుంకిశాల ఫంక్షన్ హాల్ లో జరిగిన విహా వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వధూవరులకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి. ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు 5,000/- రూపాయలు ఆడపడుచు పెళ్లి కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 26:రామన్నపేట,ప్రతినిధి** రామన్నపేట మండలం పల్లివాడ గ్రామానికి చెందిన కడమంచి వసంత కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

**రూ.లక్ష విలువైన పశువు మృతి**

**రైతుకు ప్రభుత్వమే అండగా నిలవాలని గ్రామస్థుల విజ్ఞప్తి**



**నారాయణఖేడ్:** విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి చెందిన ఘటన నారాయణఖేడ్ మండలంలోని పీర్లతాండలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పాతులోత్ రాజు తన పంట పొలంలో ఆవును మేపుతుండగా ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ సమీపానికి వెళ్లింది. ఈ క్రమంలో విద్యుత్ షాక్ తగలడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని రైతు తెలిపారు. ఎంతో విలువైన పశువు మృతి చెందడంతో రైతు కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు సంఘటనా స్థలానికి చేరుకుని రైతును పరామర్శించారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతుకు ఆర్థిక సాయం అందించి కుటుంబానికి అండగా నిలవాలని వారు కోరారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 27:రామన్నపేట,ప్రతినిధి**
గురువారం 27-8-2026 రోజున రామన్నపేట 132 ఏజ సబ్ స్టేషన్ పరిధి లో 33ఏజ లైన్ వర్క్ చేస్తున్న కారణంగా రామన్నపేట, యల్లంకి,తుమ్మలగూడం లక్కాపురం సబ్ స్టేషన్ పరిధిలో గల అగ్రికల్చర్ (వ్యవసాయ) 11ఏజ ఫీడర్స్ కి 12.00 నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటున్నదని కావున ఈ రోజు రాత్రి 12 గంటల నుండి గురువారం మధ్యహన్నాం 12 గంటల వరకు వ్యవసాయ మోటర్లుకు సప్లై ఉంటుంది కావున వినియోగదారుల సహకరించగలరని విద్యుత్ శాఖ ఏ ఈ యం.కోటేశ్వరరావు ఒక తెలిపారు.

# మంచిర్యాలలో జరిగే ఏఐకేఎంఎస్ రాష్ట్ర తొమ్మిదవ మహాసభను విజయవంతం చేయండి

**జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య**



**నిజామాబాదు ఆగష్టు 26 (మీడియా టుడే ప్రతినిధి):**
అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ తెలంగాణ 9వ రాష్ట్ర మహాసభలు 8,9 సెప్టెంబర్ 2026న మంచిర్యాల పట్టణంలో జరుగుతున్నాయని అట్టి మహాసభకు అధిక సంఖ్యలో రైతులు,రైతుకూలీలు హాజరై విజయం విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య కోరారు. మహాసభ పోస్టర్లు కరపత్రాలు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో తేదీ 26 ఆగష్టు 2026 బుధవారం రోజున అర్సపల్లిలోని కచేరిలో జిల్లా ఉపాధ్యక్షులు బి సాయిలు తో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భూమయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారత వ్యవసాయ రంగాన్ని బలిపీఠంపై నిలబెట్టుతుందని రైతుని వ్యవసాయంలో నిలబెట్టలేకపోతున్నారాని వరన్నారు. తీవ్ర సంక్షోభంలోకి వ్యవసాయం నెట్టబడుతుంన్నఈ తరుణంలో అఖిలభారత రైతు కూలీ సంఘం తన 9వ మహాసభను జరుపుకుంటుందని అన్నారు. అమెరికాతో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం పేరున ఆ దేశ ఆహార ఉత్పత్తులను మనదేశంలోకి ఎలాంటి సుంకలు లేకుండా దిగుమతి అవుతుంటే మన దేశ సరుకులు ఎగుమతి చేస్తే విపరీతమైన సుంకాలు విధిస్తారట. ఇది మన దేశ రైతులను కుదేలు చేసే విధానాలు. కష్టపడి పండించిన రైతు పంటకు కనీసం మద్దతు ధర చట్టాన్ని కేంద్రంలో తేలేకపోతున్న మోడీ ప్రభుత్వం,పంటలకు వాడేఅన్ని రకాల ఎరువులను పెంచేసి రైతు నడ్డి విరుస్తుందని అయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతిమంగా రైతులను తమ భూముల నుండి బేదకలు చేసి అట్టి భూములను కార్పొరేట్ సంస్థలకు ముఖ్యంగా ఆదానీ,అంబానీలకు కట్టబెడుతున్నారని వారన్నారు. నకిలీ విత్తనాలు--ఎరువుల సమస్యలు, పంటలకు సరైన మార్కెట్ సౌకర్యాలు లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని తెలిపారు. మరోవైపు వ్యవసాయ కూలీలకు ఏడాది పొడవునా ఉపాధి లభించకపోవడంతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులకు రక్షణ కల్పించే విధానాల స్థానంలో కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు. రైతులకు రుణభారం, పంట నష్టాలు, గిట్టుబాటు ధరల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతు రుణభారాన్ని తగ్గించేందుకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి, కనీస వేతనాలు, భూమి మరియు నివాస హక్కులు కల్పించడంతో పాటు గ్రామీణ పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ పేదల సమస్యలపై ఐక్యంగా పోరాడేందుకు సెప్టెంబర్ 8,9 న మంచిర్యాలలో జరిగే ఏఐకేఎంఎస్ రాష్ట్ర 9వ మహాసభలు కీలక వేదికగా నిలుస్తాయని ఈ సభలో రాబోయే రోజులలో రైతాంగ ఉద్యమాన్ని నిర్మించేందుకుగాను తగిన కర్తవ్యాలను,( పణాళికను రూపొందించుకుంటామని వారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజాతంత్రవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి సాయిలు, కే గోపాల్,ఎం లింబాద్రి,బెండ ప్రవీణ్, హైబద్ దాసు, లక్ష్మణ్, సాకలి నారాయణ, కూచాద్రి స్వామి తదితరులు పాల్గొన్నారు

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కే.ఎల్.ఆర్

**పలు వివాహాలు, నూతన గృహప్రవేశాలకు హాజరు -- పలువురు కుటుంబాలకు పరామర్శ**









**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగష్టు 26 న్యూస్,** మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కే.ఎల్.ఆర్.) బుధవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వివాహ వేడుకలు, నూతన గృహప్రవేశాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడంతో పాటు, మృతి చెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి వారికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా కే.ఎల్.ఆర్. మాట్లాడుతూ.. వివాహం రెండు కుటుంబాలను ఒకటిగా కలిపే పవిత్రమైన బంధమని అన్నారు. నూతన వధూవరులు జీవితాంతం అన్యోన్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మాసానిగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సత్తయ్య ఇంట్లో జరిగిన వివాహ వేడుకకు కే.ఎల్.ఆర్. హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మీర్‌ఖాన్‌పేటకు చెందిన మదన్‌పాల్‌రెడ్డి అన్న కూతురి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సత్యనారాయణ నిర్వహించిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంకల్ గ్రామంలో పార్టీ కార్యకర్త, బీఎల్ఓ సుధాకర్ మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని కే.ఎల్.ఆర్. పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడంతో పాటు, బాధిత కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తానని, పిల్లల చదువులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తర్వాత చంపాపేట్‌లో సురేష్‌రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివగల యాదయ్య మాతృమూర్తి అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి మైనింగ్ స్టాఫ్ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి

**- కోల్ ఇండియా తరహా ప్రమోషన్ పాలసీ అమలు చేయాలి.. జిఎంకు వినతిపత్రం**

**- డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం: మైనింగ్ స్టాఫ్ హెచ్చరిక**




**మణుగూరు, ఆగస్టు 26(మీడియా టుడే)**
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో మైనింగ్ స్టాఫ్ ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కోల్ ఇండియా తరహాలో ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు ఏరియా మైనింగ్ స్టాఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టారు. ఇందులో భాగంగా మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మైనింగ్ స్టాఫ్ బాధ్యుడు బి. సురేందర్ మాట్లాడుతూ.. సింగరేణిలో ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గు ఉత్పత్తిని కొనసాగిస్తూ, కఠినమైన భద్రతా ప్రమాణాల అమలులో కీలకపాత్ర పోషిస్తున్న మైనింగ్ స్టాఫ్ సమస్యలను యాజమాన్యం విస్మరించరాదన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రధాన డిమాండ్లు..కోల్ ఇండియా తరహాలో ప్రమోషన్లు: కోల్ ఇండియాలో అమలు చేస్తున్న విధానానికి అనుగుణంగా అర్హులైన యెన్ సి డబ్ల్యూ ఏ టెక్ ఽ సప్ గ్రేడ్ స్టాఫ్ అందరికీ జు-2 అండర్ మేనేజర్ ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. 2016, 2017 జెఎంఈటి బ్యాచ్‌లకు న్యాయం: 2016, 2017 బ్యాచ్‌లకు చెందిన 470 మందికి పైగా అర్హులైన అభ్యర్థులకు బ్యాక్‌డేట్‌తో ప్రమోషన్లు మంజూరు చేయాలని కోరారు. మెడికల్ ఇన్‌వాలిడేషన్: వైద్యపరంగా అన్‌ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్‌కు వారి అర్హతలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యకు చీూజ: మైనింగ్ స్టాఫ్ ప్రొఫెషనల్ డిగ్రీలు, ఉన్నత సాంకేతిక విద్య అభ్యసించేందుకు చీూజ పాలసీని అమలు చేయాలని కోరారు. అంతర్గత అభ్యర్థులకు ప్రాధాన్యత: ఎక్స్‌టర్నల్ అండర్ మేనేజర్ల నియామక నోటిఫికేషన్‌ను రద్దు చేసి, సింగరేణిలో పనిచేస్తున్న అర్హులైన అంతర్గత అభ్యర్థులకు ప్రమోషన్, సెలక్షన్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్యాడర్ స్కీంలో సడలింపులు: క్యాడర్ స్కీంలో అవసరమైన సడలింపులు కల్పించి, 2024 ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ జీవీజు బ్యాచ్‌లకు అనుకూలంగా ఉండే విధంగా ప్రమోషన్ పాలసీని రూపొందించాలని కోరారు. దశలవారీగా ఆందోళనలుడిమాండ్ల సాధన కోసం మైనింగ్ స్టాఫ్ దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను ప్రకటించారు. ఆగస్టు 24, 25 తేదీల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై, సంబంధిత మైన్ మేనేజర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్లకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు 26న నల్ల బ్యాడ్జీలతో సంబంధిత జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద నినాదాలు చేస్తూ వినతిపత్రాలు సమర్పించనున్నట్లు వెల్లడించారు. ఆగస్టు 27న హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ వద్ద ఉదయం 10 గంటలకు శాంతియుత నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం పరిష్కరించకపోతే తదుపరి దశలో సమ్మెకు వెళ్లక తప్పదని మైనింగ్ స్టాఫ్ హెచ్చరించారు. సమ్మె పరిస్థితి ఏర్పడితే సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి, గనుల భద్రతా కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ సభ్యులు బి. గణేష్‌కుమార్, ఏ. దైవేశ్వరరావు, డి. సుకుమార్, పి. నవీన్, శామ్యూల్, డి. సంతోష్, నరసింహాచారి, శ్రీకాంత్, గౌతమ్, నాగేశ్వరరావు తదితరులు

# మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేసిన కసరబోయిన లింగయ్య యాదవ్



**మీడియా టుడే వలిగొండ ఆగస్ట్ : 26** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రవ్వ సత్యం అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రోజు మరణించారు. విషయం తెలుసుకున్న శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ ధర్మకర్త యాదవ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసరబోయిన లింగయ్య యాదవ్. రవ్వ సత్యం పార్టీప దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పొలేపాక చిన్నయ్య సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ఆవుల స్వామి తుమ్మల సంతోష్ కసర బోయిన నరసింహ కాలేరు చందర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ లో సందడిగా ఫుట్‌బాల్ బాలికల ఎంపిక పోటీలు

## రాష్ట్రస్థాయి పోటీలకు 20 మంది ఎంపిక



గజ్వెల్ ఆగస్టు 26మీడియా టూ డే
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని మినీ స్టేడియంలో బుధవారం ఫుట్‌బాల్ బాలికల జట్టు ఎంపిక పోటీలు సందడిగా జరిగాయి.సిద్దిపేట జిల్లా నలుమూలల నుండి 30 మంది క్రీడాకారిణులు ఈ పోటీలకు తరలివచ్చారు. వారిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 20 మంది క్రీడాకారిణులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.
ఎంపికైన క్రీడాకారిణులు సెప్టెంబర్ 4 నుండి నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో సిద్దిపేట జిల్లా తరపున పాల్గొననున్నారు.ఈ ఎంపిక పోటీలను కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్.సి. సంతోష్, ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాంగారి గణేష్, గజ్వేల్ ఫుట్‌బాల్ క్లబ్ అధ్యక్షులు జంగం రమేష్, జిల్లా చందు, శేఖర్ లు పర్యవేక్షించారు. శిక్షకుడు రాంగారి నర్సింలు, ఎంపిక కమిటీ సభ్యులు చక్రపాణి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యల పరిష్కారంపై జరుగుతున్న పాదయాత్ర జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు



**మీడియా టుడే, ఆగస్టు26/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల సమస్యల పరిష్కారంపై జరుగుతున్న పాదయాత్రను జయప్రదం చేయండంటు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు బుధవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో పెండింగులో ఉన్న ప్రాజెక్టు సమస్యలు పరిష్కరించాలని జరిగే పాదయాత్ర జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు బడ్జెట్ కేటాయించి పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా ఉందని అధికారంలోకి వచ్చే ముందు రాష్ట్రంలో జిల్లాలో ఉన్న ప్రాజెక్టులు కాలువలు పూర్తిచేసి రైతులకు సాగు త్రాగు నీరు అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సుమారు మూడు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ పూర్తి చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది అని వెంటనే సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సాగు త్రాగునీరు అందించే విధంగా రాష్ట్రంలో జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు కాలువను పూర్తి చేస్తామని మాటలు చెప్పినను ఆత్మకూరు (ఎం)మండలంలో సంవత్సరాల తరబడిగా బునాదిగాని కాలువ పెండింగ్లో ఉన్నదని సిపిఎం పార్టీ ఆందోళన పోరాటాలు చేసిన సందర్భంలో ఎన్నో కొన్ని నిధులు ఇస్తూ పనులు అవుతున్నాయి అన్నట్టుగా ప్రభుత్వం చేస్తున్నదని చిత్తశుద్ధితో బడ్జెట్ కేటాయించి రైతుల సంక్షేమం కోసం ఆలోచన చేసి వెంటనే పూర్తి చేయవలసిన అవసరం ఉన్నదని పెండింగ్ ప్రాజెక్టుల సాధనకై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 29 30 31 తేదీల్లో జరుగుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని అదేవిధంగా తేదీ 31హైదరాబాదులో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, మండల నాయకులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి,మల్లెల శ్రీశైలం,వెంకటరెడ్డి, నరసింహ, కేశవులు, సత్తయ్య, రాములు, యాదయ్య, రాజు, ఎల్లయ్య, స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ పేషెంట్ కి చేయూత

**నడిగూడెం, ఆగస్టు 26(మీడియా టుడే)–:**



సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం వేణుగోపాలపురం కి చెందిన చిగురుపాటి ఉపేందర్ బ్రెయిన్ స్ట్రోక్ రావటంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో లో చికిత్స పొందుతున్నాడు. వైద్యానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నాడని తెలుసుకొని బుధవారం సాయంత్రం నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు హాస్పిటల్ వెళ్ళి భార్య జ్యోతి కి 15,200 రూ అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, నరేష్, అరుణ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ఆ కుటుంబం లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపింది.

# ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల కొరత



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 26):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ వంగపడకల ఆసుపత్రిలో వైద్యుల కొరత కారణంగా రోగులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డాక్టర్లు అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు చూపించుకోవడానికి డాక్టర్ల కోసం గంటల తరబడి వేచి చూస్తున్నారు. చిన్న పిల్లల సెక్షన్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఆసుపత్రిలో సరిపోను వైద్య సిబ్బంది నియమించాలని రోగులు డిమాండ్ చేస్తున్నారు.

# రాంటెక్‌లో నేడు బుద్ధ మూర్తి విగ్రహ ప్రతిష్ఠ



**ముధోల్ ఆగస్టు 26 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
ముధోల్ మండలం రాంటెక్ గ్రామంలోని విక్రమ్ శీల బుద్ధ విహార్‌లో బుద్ధ మూర్తి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా గ్రామంలోని బౌద్ధ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.విక్రమ్ శీల బుద్ధ విహార్‌లో బుద్ధ మూర్తి విగ్రహాన్ని పూజా భంతే బోధి దమ్మో చేతుల మీదుగా ప్రతిష్ఠించనున్నారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటలకు రాంటెక్ గ్రామంలో బౌద్ధ ప్రజల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం బుద్ధ విహార్‌లో బుద్ధ వందన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.బుద్ధ వందన కార్యక్రమం అనంతరం, బౌద్ధ ప్రజల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే పూజా భంతే బోధి దమ్మో ఆధ్వర్యంలో బుద్ధుని జీవితం, ఆయన బోధనలు, మానవ సమాజానికి బుద్ధ ధర్మం అందించిన సందేశం తదితర అంశాలపై మరాఠీ భాషలో ప్రత్యేక ప్రవచనం నిర్వహించనున్నట్లు తెలిపారు.బుద్ధుని మార్గం ద్వారా సమాజంలో శాంతి, సమానత్వం, సోదరభావం, మానవత్వం పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా బౌద్ధ ప్రజలు ఆకాంక్షించారు. బుద్ధుని బోధనలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతకు ధర్మం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం రాంటెక్ గ్రామ బౌద్ధ సమాజానికి ప్రత్యేకమైన రోజుగా నిలవనుందని వారు తెలిపారు. కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుంచి బౌద్ధ ప్రజలు, ధమ్మ అనుచరులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బుద్ధ మూర్తి ప్రతిష్ఠ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బౌద్ధ ప్రజలు పిలుపునిచ్చారు.

# రోస్టర్ విధానాన్ని సవరించాలి

## ఆగస్టు 31న చలో సెక్రటేరియట్ విజయవంతం చేయాలి

## హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో చలో సెక్రటేరియట్ పోస్టర్ ఆవిష్కరణలి

సిద్దిపేట జిల్లా మీడియా టుడే
హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఆగస్టు 31న నిర్వహించనున్న చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆరే కిషోర్ మాట్లాడుతూ మాలలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని, రోస్టర్ విధానాన్ని సమీక్షించి సవరించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ఉద్దేశం అణగారిన వర్గాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడమేనని, అయితే ప్రస్తుత రోస్టర్ విధానం కారణంగా మాలలకు రావాల్సిన అవకాశాలు తగ్గిపోతున్నాయని ఆరోపించారు. రోస్టర్‌లో 46వ స్థానం ఉండటం వల్ల ప్రతి ఉద్యోగ నియామకంలో మాలలకు అవకాశం రాని పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ఒక తరం విద్యార్థులు, నిరుద్యోగులు అవకాశాలు కోల్పోయే విధంగా రోస్టర్ విధానం ఉండకూడదని పేర్కొన్నారు.గత 30 ఏళ్లుగా వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేస్తున్నారని, దళితుల ఐక్యత కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు అనేకసార్లు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. మాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాల కోసం పోటీ పడుతున్నప్పటికీ నియామకాల సమయంలో రోస్టర్ విధానం కారణంగా సరైన అవకాశం దక్కకపోతే వారి కష్టం వృథా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి ఉద్యోగ నియామకంలో రోస్టర్ పాయింట్లను పారదర్శకంగా ప్రకటించాలని, ఏ వర్గానికి ఎన్ని ఉద్యోగ అవకాశాలు దక్కుతున్నాయనే వివరాలను స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. జనాభా నిష్పత్తి, రిజర్వేషన్ హక్కులు, రోస్టర్ అమలు తీరుపై ప్రభుత్వం సమగ్రంగా పరిశీలన చేయాలని కోరారు. రోస్టర్ విధానంపై ప్రత్యేకంగా



ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మాల ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్లాలని కోరారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, ప్రస్తుత రోస్టర్ విధానం వల్ల మాల ఉద్యోగులు, విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతోందని అన్నారు. గత ఏడాది నుంచి అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వాల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని తెలిపారు. మాలలందరూ ఐక్యంగా ఉద్యమించాలని, ఆగస్టు 31న నిర్వహించే చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టి, విద్య, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేలా రోస్టర్ విధానాన్ని సవరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఆగస్టు 31లోపు ప్రభుత్వం ఈ సమస్యపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాల ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులు, యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి జాల శ్రీనివాస్ హుస్నాబాద్ నియోజకవర్గం మీడియా సెల్ ఇంచార్జ్,బందెల హరీష్ హుస్నాబాద్ మండల కార్యదర్శి, దుంద్ర సుమన్, బత్తుల మల్లికార్జున్, చంద్రయ్య బత్తుల రాజయ్య, వేరంగి సాయి పరమేష్, బత్తుల వీరస్వామి కామాద్రి రాజశేఖర్, మేడి వెంకటస్వామి, మేకల శ్రీకాంత్, మేకల సదానందం,వేన్న శ్రీరామ్, గొల్లపల్లి చందు, వేన్న నవీన్, వెన్న నాగార్జున, మామిడి నాగరాజు...

# 22ఏ భూబాధితులపై ప్రభుత్వం పిడుగు

## నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించాలి: తుమ్మల పాండురంగారెడ్డి

## 29న అమీన్‌పూర్‌లో బీఆర్ఎస్ మహాధర్నా..

## హరీష్‌రావు, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి నేతృత్వంలో పోరుబాట

## 200లకు పైగా సర్వే నంబర్లు.. 600 ఎకరాలకు పైగా భూములపై 22ఏ ప్రభావం



**అమీన్‌పూర్, ఆగస్టు 26 (మీడియా టుడే):**
అమీన్‌పూర్ పరిధిలో 22ఏ నిషేధిత జాబితాలో భూములను చేర్చడంపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజమైన భూ హక్కుదారులు, ప్లాట్ల యజమానులకు నష్టం కలిగించేలా తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. 22ఏ నిర్ణయం వల్ల అమీన్‌పూర్ పరిధిలోని సుమారు 75 శాతం కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు.
ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 29న అమీన్‌పూర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నేతృత్వంలో బాధితుల తరపున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

### అనుమతులు ఉన్నా 22ఏలో ఎలా?

అమీన్‌పూర్‌లో గతంలో హెచ్ఎండీఏ, హుడా అనుమతులతో ఏర్పాటైన లేఅవుట్లను సైతం నిషేధిత జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజసమని పాండురంగారెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికే హైడ్రా పేరుతో ప్రజల్లో ఆందోళన నెలకొన్న పరిస్థితుల్లో.. ఇప్పుడు 22ఏ పేరుతో సామాన్య, మధ్యతరగతి ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు.అమీన్‌పూర్ పరిధిలో సుమారు 200లకు పైగా సర్వే నంబర్లలోని 600 ఎకరాలకు పైగా భూములు నిషేధిత జాబితాలోకి వెళ్లడంతో అనేక కుటుంబాలు తీవ్ర ఆందోళనలో ఉన్నాయని తెలిపారు. నారాయణరావు లేఅవుట్‌కు సంబంధించి 40 నుంచి 50 సర్వే నంబర్లపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నమోదైన పాత కేసులను ప్రస్తుత భూములపై చర్యలకు ప్రాతిపదికగా చూపడం సరికాదన్నారు.

### రెండు ఎకరాల వివాదానికి 12 ఎకరాలు ?

సర్వే నంబర్ 157లోని చక్రపురి కాలనీలో ఇద్దరు రైతుల మధ్య కేవలం రెండు ఎకరాల భూమికి సంబంధించిన వివాదం ఉంటే.. మొత్తం 12 ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల నిర్దోషులైన భూ యజమానులు నష్టపోతున్నారని పాండురంగారెడ్డి ఆరోపించారు. గతంలో స్వాతంత్ర్య సమరయోధులకు కేటాయించిన భూములను సైతం ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు.

### బాధితులకు బీఆర్ఎస్ అండ

ఇప్పటికే అమీన్‌పూర్‌కు చెందిన బాధిత కాలనీవాసులు తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీష్‌రావును కలిసి తమ సమస్యలను వివరించారని తెలిపారు. బాధితులకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని హరీష్‌రావు హామీ ఇచ్చారని పేర్కొన్నారు.
స్థానిక తహసీల్దార్ సమస్యను పరిశీలిస్తామని చెబుతున్నప్పటికీ.. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టరేట్ ముట్టడికి సైతం వెనుకాడబోమని హెచ్చరించారు. 22ఏ సమస్య పరిష్కారమయ్యే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

### 29న నవ్య సర్కిల్ వద్ద మహాధర్నా

బాధిత ప్లాట్ల యజమానులకు అండగా నిలిచేందుకు ఈ నెల 29న అమీన్‌పూర్‌లోని నవ్య సర్కిల్ (గ్రీన్‌ఫీల్డ్) వద్ద భారీ మహాధర్నా నిర్వహించనున్నట్లు పాండురంగారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నేతృత్వంలో జరిగే ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని వెల్లడించారు.బీరంగూడ, కిష్టారెడ్డిపేట్, ఐలాపూర్ తండా, పటేల్‌గూడ, అమీన్‌పూర్ తదితర ప్రాంతాల కాలనీవాసులు, సిటిజన్లు, 22ఏ బాధితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బాశెట్టి క్రిష్ణ, పటోళ్ల కల్పన ఉపేందర్‌రెడ్డి, బిజిలి రాజు, గోపాల్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యూనుస్, మాజీ సర్పంచ్ మంజుల చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్‌రావు, తుమ్మల ప్రభాకర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, యువ నాయకులు రుశ్వంత్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా 12 వేల రూపాయలు ఇవ్వాలి

**వృద్ధులందరికీ పింఛన్లు ఇవ్వాలి.**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహ.**



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 26):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం అచ్చంపేట పట్టణంలో సిఐటియు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహ ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఉపాధి కూలీలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు రెండో విడత మంజూరు చేయాలని, వృద్ధులందరికీ పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ జిల్లా కమిటీ సమావేశంలో శ్రీ ఉమామహేశ్వర ప్రాజెక్టు డిజైన్ మార్చాలని, బలవంతపు భూసేకరణ ఆపాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు చింతల నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి నందిపేట భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు రాములు, రాధాకృష్ణ, కలమండల సాయిలు, చిన్న రవి, చిక్కుడు సాయిలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సుడిగాలి పర్యాటన

**నియోజకవర్గం లోని ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు**

**ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని కేరళ స్కూల్‌లో నిర్వహించిన ఓనం వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి వేడుకల్లో పాల్గొని వారికి ఓనం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ప్రాంతానికి ప్రత్యేకమైన సంస్కృతి, సంప్రదాయాలు,పండుగలు ఉంటాయని, వాటిని గౌరవించడం ద్వారా ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఓనం వేడుకలను నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం ఉట్నూరు మండలం లింగోజి తాండా ఎక్స్‌రోడ్డుకు చెందిన జాదవ్ వినోద్ కుటుంబం నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి, నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబానికి సంతోషం, శ్రేయస్సు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద,మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు.గృహప్రవేశం సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మమేకమై స్వీట్లు తినిపించారు. వారితో కలిసి కొంతసేపు ఆత్మీయంగా గడిపి కుటుంబ సభ్యుల ఆనందాన్ని పంచుకున్నారు. ఎమ్మెల్యే తమ ఇంటి గృహప్రవేశానికి వచ్చి ఆప్యాయంగా పలకరించడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలతో మమేకమై వారి సుఖదుఃఖాల్లో భాగస్వామ్యం కావడమే తన బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ రాష్ట్ర డీజీపీ గారికి పిర్యాదు చేసినా స్పందించని పోలీస్ వ్యవస్థ

**జూలై 12 దాడిపై చర్యలు తీసుకోకపోవడంతోనే 21న మళ్లీ దాడి?**

**చట్టాన్ని పక్కనపెట్టి నిందితులతో కుమ్మక్కైతే బాధితులకు రక్షణ ఎక్కడ?**

**వేముల శ్రీను - సామాజిక ఉద్యమకారుడు,రిపోర్టర్**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 26:**



| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 6 | 25-08-2026 | EN858819419IN SP_INLAND_DOC | MR marri upendar 508210 | MR the district fisheris office fisheries department nalgonda 508001 | - | Cash | Amount:54.9 GST: 8.0 |
| 7 | 25-08-2026 | EN858819175IN SP_INLAND_DOC | MR vemula srinu So pedha lingaiah utkoor 508210 | MR I G hyd range police DGP office hyderabad 500001 | - | Cash | Amount:54.9 GST: 8.0 |
| 8 | 25-08-2026 | EN858819189IN SP_INLAND_DOC | MR vemula srinu So pedha lingaiah utkoor 508210 | MR nalgonda district police SP office nalgonda 508001 | - | Cash | Amount:54.9 GST: 8.0 |
| 9 | 25-08-2026 | EN858819405IN SP_INLAND_DOC | MR vemula srinu So pedha lingaiah utkoor 508210 | MR nalgonda district police DSP office nalgonda 508001 | - | Cash | Amount:54.9 GST: 8.0 |
| 10 | 25-08-2026 | EN858819303IN SP_INLAND_DOC | MR vemula srinu So pedha lingaiah utkoor 508210 | MR shaligourara m police station SI sir shaligourara m508210 | - | Cash | Amount:22.9 GST: 4.0 |
| 11 | 25-08-2026 | EN858819285IN SP_INLAND_DOC | MR vemula srinu So pedha lingaiah utkoor 508210 | MR CI sir shaligourara m nakrekal 508211 | - | Cash | Amount:54.9 GST: 8.0 |

నల్లగొండ జిల్లా శాలి గౌరారం మండలం ఊటుకూరు గ్రామంలో తనపై వరుసగా జరుగుతున్న దాడులు, బెదిరింపుల విషయంలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై సామాజిక ఉద్యమకారుడు, రిపోర్టర్ వేముల శ్రీను తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.వేముల శ్రీను మాట్లాడుతూ.. జూలై 12న బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు తనపై దాడి చేసి తల పగలగొట్టారని, ఆ ఘటనపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోకుండా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. తన ఫిర్యాదుపై సమగ్ర దర్యాప్తు చేసి, వర్తించే చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు నిందితులతో కుమ్మక్కయ్యారనే అనుమానం తనకు కలిగిందన్నారు.”జూలై 12న జరిగిన దాడిపై పోలీసులు కఠినంగా స్పందించి ఉంటే, అదే వ్యక్తులకు చట్టం అంటే భయం ఉండేది. కానీ పోలీసులు చర్యలు తీసుకోకపోవడాన్ని అలుసుగా తీసుకొని, మళ్లీ ఆగస్టు 21న నాపై దాడి చేసి, చంపేందుకు ప్రయత్నించే స్థాయికి పరిస్థితి వెళ్లింది” అని వేముల శ్రీను ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒకసారి దాడి జరిగి బాధితుడికి గాయాలైన తర్వాత కూడా రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్లే దుండగులకు మరింత ధైర్యం వచ్చిందని ఆయన అన్నారు. పోలీసుల నిర్లక్ష్యం నిందితులకు అండగా మారితే సామాన్య ప్రజలు తమ ప్రాణాలను ఎవరిని ఆశ్రయించి కాపాడుకోవాలి? అని ప్రశ్నించారు.అంతేకాకుండా ఆగస్టు 21న జరిగిన దాడిపై ఆగస్టు 22న శాలి గౌరారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ, తన ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరపాల్సిన పోలీసులు తనపైనే అక్రమంగా కేసు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా స్టేషన్‌కు రావాలని ఎస్.ఐ. బెదిరింపు ధోరణిలో వ్యవహరిస్తున్నారని తెలిపారు.“నాపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి.. బాధితుడినైన నన్నే స్టేషన్‌కు పిలిచి బెదిరించడం ఏమిటి?.నిందితులకు చట్టం ఒకలా.. బాధితుడికి మరోలా ఉంటుందా?” అని వేముల శ్రీను ప్రశ్నించారు.భూ వివాదాన్ని అడ్డుపెట్టుకొని తనపై దాడులు, బెదిరింపులు జరుగుతున్నాయని, తన కదలికలపై రెక్కీ నిర్వహించడం, వెంబడించడం వంటి చర్యలు కూడా చోటుచేసుకున్నాయని ఆయన పేర్కొన్నారు. తనకు ప్రాణహాని ఉందని స్పష్టంగా చెబుతున్నప్పటికీ పోలీసులు తనకు రక్షణ కల్పించకుండా, తనపైనే ఒత్తిడి తీసుకురావడం తీవ్ర ఆందోళనకరమన్నారు.“పోలీసు స్టేషన్ న్యాయం జరిగే ప్రదేశంగా ఉండాలి.. సెటిల్మెంట్లకు, బెదిరింపులకు కేంద్రంగా మారకూడదు. బాధితుడిని రక్షించాల్సిన పోలీసులే బాధితుడిని భయపెడితే అది చట్టపాలన కాదు” అని వేముల శ్రీను ఘాటుగా వ్యాఖ్యానించారు.జూలై 12న జరిగిన దాడి, ఆగస్టు 21న జరిగిన దాడి, తనకు వచ్చిన బెదిరింపులు, తనపై జరుగుతున్న ఒత్తిళ్లపై ఉన్నతాధికారులు స్వతంత్రంగా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసుల పాత్రపై కూడా విచారణ జరిపి, నిర్లక్ష్యం లేదా పక్షపాతం నిర్ధారణ అయితే బాధ్యులైన పోలీసు అధికారులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే తనపై జరిగిన దాడుల విషయంలో వర్తించే చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి, బాధితుడికి రక్షణ -- నిందితులకు చట్టం అనే విధంగా పోలీసు వ్యవస్థ పనిచేయాలని వేముల శ్రీను డిమాండ్ చేశారు.“నా మీద ఎన్ని ఒత్తిళ్లు తెచ్చినా.. బెదిరింపులకు గురిచేసినా.. అన్యాయాన్ని ప్రశ్నించడం ఆపను. నా ప్రాణాలకు ఏదైనా హాని జరిగితే ఇప్పటివరకు జరిగిన ప్రతి దాడి, ప్రతి బెదిరింపు, పోలీసుల వ్యవహారశైలి అన్నింటినీ విచారణలోకి తీసుకురావాలి” అని ఆయన స్పష్టం చేశారు.

# మర్కూక్ మండల MRPS MSP నూతన కమిటీ ఎన్నిక

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా ఎలకంటిరాజశేఖర్ మాదిగ**



**మర్కూక్ ,ఆగస్టు 26, మీడియా టుడే**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల నూతన కమిటీ ఎన్నిక సమావేశం మండల ఇంచార్జ్ మొండి రమేష్ మాదిగ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథులుగా సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ సిద్దిపేట జిల్లా కన్వీనర్ ముక్కపల్లి రాజు మాదిగ పాల్గొని మాట్లాడుతూ....మూడు దశాబ్దాలుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో రాజీలేని పోరాటం చేసి ఎస్సి వర్గీకరణను సాధించడమే కాకుండా మాదిగలతో పాటు పేద వర్గాల సంక్షేమం కోసం ఉద్యమాలు నడిపి పలు అనేక సంక్షేమ పథకాలు సాధించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం మత దురహంకారం, కుల వివక్షత, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడుతుందని, ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలను నిర్మిస్తుందని అన్నారు. సమావేశం లో బుడిగె మహేష్ మాదిగపాల్గొన్నారు అనంతరం వీ్రాూ, మీ్రా కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది మర్కూక్ మండల కమిటీ అధ్యక్షులు :ఎలకంటి రాజశేఖర్ మాదిగ అధికార ప్రతినిధి :బొమ్మని శ్యాం సుందర్ మాదిగ ప్రధాన కార్యదర్శి :లింగని శ్రీనివాస్ మాదిగ ఉపాధ్యేక్షులు మరేగల్లా శ్రీనివాస్ మాదిగ కోశాధికారి :లింగని వేణు మాదిగ మీ్రా మర్కూక్ మండల కమిటీ అధ్యక్షులు : ఈసకంటి బాబు మాదిగ అధికార ప్రతినిధి :సందెల శామ్యూల్ మాదిగ ప్రధాన కార్యదర్శి :బొమ్మని శ్రీనివాస్ మాదిగ పాద్యేక్షులు :బాల్పురం యాదగిరి మాదిగ కోశాధికారి:లింగని రామచంద్రం మాదిగఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సెప్టెంబర్ 9న వరంగల్ లో జరిగే జాతీయ సదస్సుకు నూతన డివిజన్ కమిటీ బాధ్యులు తరలిరావాలని కోరడం జరిగింది.

# సాంబార్ స్థానంలో చింతపండు చారు

**ఆకుకూర పప్పుకు పంగనామం -1. రోగి కోసం చేతి సంచిలో భోజనం తీసుకెళ్తున్న రోగి బంధువులు.**

**2. ఏటూరునాగారం సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు.**

**3. బాలింతలకు భోజనం తీసుకెళ్తున్న రోగి తరపు వారు.-4. ఏటూరునాగారం సామాజిక ప్రభుత్వ ఆసుపత్రి.**

**5. మెనూ ప్రకారం అందకుండా ఉన్న భోజనం.-అడగొద్దు మెనూ .. పెట్టింది తిను**

**ప్రభుత్వం నిర్దేశించిన మెనూకు తూట్లు -సాంబార్ స్థానంలో చింతపండు చారు.. ఆకుకూర పప్పుకు పంగనామం**

**డయాలసిస్ రోగులు, బాలింతలకు భోజనం అందించడంలోనూ నిర్లక్ష్యం-ప్రశ్నిస్తే దురుసు సమాధానాలు**

**నాణ్యత ప్రమాణాలపై కరవైన పట్టింపు -గుత్తేదారు తీరుపై ఆరోపణలు -చర్యలు చేపట్టాలంటున్న రోగులు**





**మీడియా టుడే ఏటూరునాగారం :**

రోగులకు వైద్యం ఎంత ముఖ్యమో.. చికిత్స సమయంలో సమయానికి నాణ్యమైన పౌష్టికాహారం అందించడం కూడా అంతే ముఖ్యం. ముఖ్యంగా డయాలసిస్ రోగులు, బాలింతలకు ఆహారంలో ఏమాత్రం నిర్లక్ష్యానికి తావులేదు. రోగుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించాల్సిన ఆహారానికి ప్రభుత్వం సమయాలు, పరిమాణాలతో సహా స్పష్టమైన మెనూను నిర్దేశించింది. ఉదయం 7.30 నుంచి 8.30 గంటల మధ్య 150 గ్రాముల ఇడ్లీ--3, సాంబార్/చట్నీ 100 మి.లీ., పొంగల్/కిచిడీ/ఉప్మా 300 గ్రాములు, మినపప్పు--చట్నీ/బ్రెడ్ 100 గ్రాములు, పాలు 150 మి.లీ., గుడ్డు ఒకటి ఇవ్వాలి. మధ్యాహ్నం 12 నుంచి 1 గంటలోపు 450 గ్రాముల అన్నం/6 అంగుళాల పుల్కా, కూరగాయల కూర 50 గ్రాములు, ఆకుకూరల పప్పు 100 గ్రాములు, సాంబార్ 150 మి.లీ., గుడ్డు, పెరుగు/మజ్జిగ 100 మి.లీ., అరటిపండుతో పాటు సాయంత్రం చిక్కీ 50 గ్రాములు/ఉడికించిన పల్లి 20 గ్రాములు అందించాలి. రాత్రి 6 నుంచి 8 గంటల మధ్య 450 గ్రాముల అన్నం/పుల్కా, కూరగాయల కుర్మా 100 గ్రాములు, సాంబార్ 150 మి.లీ., ఆకుకూరల పప్పు 50 గ్రాములు, గుడ్డు, పెరుగు/మజ్జిగ 100 మి.లీ. ఇవ్వాల్సి ఉంది. అయితే ఏటూరునాగారం సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నిబంధనలు అమలు కావడం లేదని పలువురు రోగులు, బంధువుల నుంచి ‘ మీడియా టుడే’కు సమాచారం అందింది. ఆ సమాచారాన్ని నిర్ధారించుకునేందుకు ఆసుపత్రిలో పరిశీలించగా.. మెనూ బోర్డుపై ఉన్న నిబంధనలకు, రోగుల ప్లేట్లలో వడ్డిస్తున్న భోజనానికి పొంతనే లేకపోవడం స్పష్టమైంది.

**సాంబార్ స్థానంలో చింతపండు చారు.. పప్పుకు పంగనామం**

ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం మధ్యాహ్నం, రాత్రి భోజనంలో సాంబార్, ఆకుకూరల పప్పు, కూరగాయల కూర/కుర్మా, గుడ్డు, పెరుగు లేదా మజ్జిగ ఉండాలి. కానీ ఏటూరునాగారం సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో సాంబార్‌కు బదులుగా చింతపండు చారు వడ్డిస్తున్నారు. ఆకుకూరల పప్పు అందించడం లేదు. పెరుగు లేదా మజ్జిగ కూడా క్రమం తప్పకుండా ఇవ్వడం లేదు. మెనూలో పేర్కొన్న పౌష్టిక పదార్థాలను పక్కనపెట్టి అన్నం, చారు, ఒక కూరతోనే భోజనం ముగిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. రోగులు త్వరగా కోలుకునేందుకు అవసరమైన పోషకాలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం నిర్దేశించిన మెనూకే కోతలు పడుతుండటంపై రోగులు, వారి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాల్సిన చోట నామమాత్రపు భోజనంతో సరిపెట్టడం.. రోగుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన విధానాన్ని నీరుగారుస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**భోజనం పంపిణీలోనూ నిర్లక్ష్యం**

ఈ పరిస్థితికి తోడు డయాలసిస్ రోగులు, బాలింతలకు వారి బెడ్ వద్దకే భోజనం అందించాల్సి ఉండగా.. ఈ విధానం సక్రమంగా అమలు కావడం లేదని రోగుల బంధువులు చెబుతున్నారు. రోగి తరఫున ఎవరైనా వచ్చి ఆహారం తీసుకెళ్తే అందిస్తున్నారని.. ఎవరూ రాకపోతే వారికి భోజనం అందని పరిస్థితి ఉంటోందని ఆరోపిస్తున్నారు. స్వయంగా లేచి వెళ్లలేని రోగుల వద్దకు సిబ్బందే భోజనం తీసుకెళ్లాల్సి ఉన్నా.. బంధువు వస్తేనే ఆహారం చేరే పరిస్థితి నెలకొనడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రోగికి అందాల్సిన భోజనం కోసం కూడా బంధువులే పరుగులు తీయాల్సి వస్తుండటంతో.. ఆసుపత్రి సేవల పర్యవేక్షణ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**తింటే తినండి.. లేకపోతే మీ ఇష్టం**

మెనూ ప్రకారం భోజనం ఎందుకు అందించడం లేదని ప్రశ్నించిన రోగులు, వారి బంధువులకు నిర్వాహకుల నుంచి దురుసు సమాధానాలు ఎదురవుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. “ఇక్కడ ఇలాగే ఉంటుంది.. తినండి.. లేకపోతే మీ ఇష్టం” అంటూ నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని పలువురు వాపోతున్నారు. భోజన నాణ్యత, నిర్ణీత పరిమాణాలు, సమయపాలనపై ప్రశ్నించినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను పక్కనపెట్టి, నాణ్యతలోనూ కోతలు పెడుతూ గుత్తేదారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు.. రోగుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యానికే తూట్లు పొడుస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే తనిఖీ నిర్వహించి వాస్తవాలను నిగ్గుతేల్చడంతోపాటు, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలి

**రామన్నపేటలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ మోకుల శిక్షణ**

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 26:రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట పట్టణంలో కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య సేఫ్టీ మోకులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులకు సేఫ్టీ మోకులను ఉపయోగించే విధానం,వృత్తిలో ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమం (ట్రైనింగ్) నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,కల్లుగీత కార్మికులు తాటి చెట్లు ఎక్కే సమయంలో భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.కాటమయ్య సేఫ్టీ మోకులు కార్మికులకు వృత్తిపరమైనప్రమాదాలను తగ్గించడంలో ఎంతగానోఉపయోగపడతాయని తెలిపారు. కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టి, సేఫ్టీ పరికరాలను ప్రతి కార్మికుడికి అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్,ఎస్సై శంకర్, శివకృష్ణ,కానిస్టేబుల్ కృష్ణ, బీసీ కార్పొరేషన్ జూనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ,కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ వెంకన్న,యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి భావనలపల్లి బాలరాజు,రామన్నపేట మండల అధ్యక్షుడు కునూరు మల్లేశం,కాసాని సత్తయ్య,సైదులు, పొడిచేటి వీరయ్య,తండు శివశంకర్,సొసైటీ అధ్యక్షులు బైరు శంకరయ్య,ఎర్ర వెంకటేశం, అంతటి దశరథ,గుండాల



యాదయ్య, జహంగీర్, మల్లేశం,అశోకు,గోపగోని ధర్మరాజు, కార్మికులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత భూమి కబ్జా చేసి దాడి చేసే ప్రయత్నం

**కులం పేరుతో దూషించిన వారిపై కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**వీడియో టుడే కల్వకుర్తి నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 26**



కల్వకుర్తి పట్టణానికి చెందిన పంబల సుధాకర్ పూర్వీకులకు సంబంధించిన సొంతం భూమి సర్వే నెంబర్ 743/ఇ,కల్వకుర్తి శివార్ మూడెకరాల 3. 38 గుంటలు భూమిని కొంతమంది అగ్రవర్ణ కులాలకు సంబంధించిన వారు భూమికబ్జా చేయడానికి ప్రయత్నించినారు. మాభూమిని కబ్జా చేసేందుకు జెసిబి ల తో పొలంలోని చెట్లను తొలగిస్తూ కడీలను పాతుతుండగా పంబల సుధాకర్ అయిన నేను నా పొలంలో ఎందుకు పాదుతున్నారని ప్రశ్నించగా నీవు ఎక్కడైనా వెళ్లి చెప్పుకో పరిష పదాలతో కులం పేరుతో దూషిస్తూ అగ్రవర్ణాల వ్యక్తులు దాడి చేసే ప్రయత్నం చేశారు. ఇట్టి విషయంపై కలవకుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీస్ కలవకుర్తి శాఖ వారు విచారణ జరిపించి తరుగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఒకవేళ వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని ఎడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామని.రాష్ట్ర మాల మహానాడు, దళిత సంఘాల హెచ్చరించారు.రాష్ట్ర మాల మహానాడు జేఏసీ చెరుకు రాంచందర్, మంత్రి నరసింహయ్య పాతుకుల శ్రీశైలం, బిసమల ఆనంద్, రాష్ట్ర నాయకులు అనిల్, నరసింహ, శ్రీనివాస్, సల్వాది నందు తైలి బాలస్వామి. చెన్నయ్య.ఎమ్మార్పీఎస్ కిషోర్, పరమేష్,శేఖర్,మల్లేష్ నరేష్,బీసీ సంఘం నాయకులు నిరంజన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల రేషన్ బియ్యంపై అక్రమ దందా!

**రామంతాపూర్‌లో 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత**

**50 సంచుల బియ్యంతో వాహనం స్వాధీనం.. డ్రైవర్ అదుపులో**

**కిలో రూ.10కి కొనుగోలు.. అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు వెల్లడి**




**ఉప్పల్, ఆగస్టు 26 (మీడియా టుడే మేడ్చల్ బ్యూరో):**
పేదలకు ప్రభుత్వం అందిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యవహారం రామంతాపూర్‌లో వెలుగుచూసింది. ఉప్పల్ పోలీసులు సుమారు 20 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.రామంతాపూర్ అరేనా టవర్స్ సమీపంలో ఉదయం 6 గంటల సమయంలో అనుమానాస్పదంగా వెళ్తున్న అశోక్ లేలాండ్ వాహనం (టీజీ07టీ6296)ను పోలీసులు అడ్డుకుని తనిఖీ చేశారు. వాహనంలో 50 సంచుల్లో సుమారు 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు.వాహన డ్రైవర్ షేక్ దిల్సార్ (25)ను విచారించగా, రామంతాపూర్ ప్రాంతంలోని ప్రజల నుంచి కిలోకు రూ.10 చొప్పున పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి, అవసరమైన వారికి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ అవసరాల కోసం సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ అక్రమ దందాకు పాల్పడినట్లు పేర్కొన్నారు.ఏఎస్సై సి. జైపాల్‌రెడ్డి, పోలీసు సిబ్బంది జి. సైదులు, షర్ఫుద్దీన్ పంచ సాక్షుల సమక్షంలో బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని వాహనంతో సహా ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విదేశీ విద్యా అధ్యయనానికి అభయ్ రాజ్

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 26:**



రాయికల్ మండలం కుమ్మరిపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విదేశీ విద్యా అధ్యయనానికి సింగపూర్ దేశ పర్యటనకు ఎంపికైనట్లు మండల విద్యాధికారి రాఘవులు తెలిపారు. సెప్టెంబర్ 19 నుండి 26 వరకు జరిగే ఈ పర్యటనలో ఆ దేశంలో నిర్వహిస్తున్న ఉత్తమ బోధనా విధానాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాధికారి రాము, మండల విద్యాధికారి రాఘవులు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# మహాధర్నాను విజయవంతం చేయాలి



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 26:**
సమస్యల పరిష్కరించాలని సెప్టెంబర్ 1న హైదరాబాద్ లో తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపెల్లి ఆనంద్ రావు, యాళ్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. రాయికల్ లో బుధవారం జరిగిన పీఆర్టియు మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక సమావేశంలో వారు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధర పెరుగుతున్నందున పీఅర్సీని వెంటనే ఇవ్వాలని, సిపిఎస్ ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో డిఏలు అందజేయాలని కోరారు. అనంతరం పది సంవత్సరాలుగా రాయికల్ మండలంలో సంఘ బలోపేతానికి కృషి చేసిన రాపర్తి నర్సయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, కుంబాల శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేని మల్లారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం, జాదవ్ వసంత రావు రాజ్ మహమ్మద్, జగిత్యాల రూరల్ అధ్యక్షులు రాచర్ల చంద్ర శేఖర్, మాజీ అధ్యక్షులు రాపర్తి నర్సయ్య, చెట్పల్లి బాపు రావు, ఉసకోల రాము, మాచర్ల మహేష్, తాటిపాముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**రాయికల్ మండల కార్యవర్గం ఎన్నిక**
పీఆర్టీయూ టిఎస్ రాయికల్ మండల అధ్యక్షులుగా అంతడుపుల గంగారాజం, ప్రధానకార్యదర్శిగా దొంతి సతీష్, అసోసియేట్ అధ్యక్షులుగా కడకుంట్ల అభయ్ రాజ్, మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా గుండేటి తరంగిణి, ఉపాధ్యక్షులుగా చిలివేరి రమేష్, గాజుల కిరణ్, మహిళా ఉపాధ్యక్షులుగా సంగర్తి శోభ, కొక్కుల సుజాత, కార్యదర్శులుగా నాంపల్లి హరికృష్ణ, ఏలేటి ప్రతాప్, మహిళా కార్యదర్శులుగా పర్లపల్లి స్వర్ణలత, పొన్నాల ప్రవళికలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఓపెన్ జిమ్ పరికరాలు మాయం



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 26:**
రాయికల్ పెద్ద చెరువు వద్ద రూ.50 లక్షల నిధులతో పార్క్ ఏర్పాటులో భాగంగా పూర్తి స్థాయిలో ఓపెన్ జిమ్ తో పాటు ఆహ్లాదం కోసం పిల్లలకు ఆట వస్తువులు ఏర్పాటు చేశారు. పార్కు పనులు పూర్తి స్థాయిలో కాకముందే ఆది లోనే హంస పాదం అనే చందంగా జిమ్ ఏర్పాటు చేసిన కొద్ది రోజులకే పరికరాలు మాయం అయినాయి. ఓపెన్ జిమ్ లో అమర్చిన పరికరాలలో ఆరు పరికరాలు ఎత్తుకెళ్ళడం పట్టణంలో చర్చనీయంశంగా మారింది. ప్రజా ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలు మాయం కావడంతో జిమ్ ప్రియులను ఆశ్చర్యానికి గురిచేసింది. పరికరాలు ఎత్తుకెళ్లడం విడ్డురంగా ఉందని పేర్కొన్నారు.



# "గమ్యం విజయవాడ మృత్యువు దొరకుంట"

**కోదాడ వద్ద ఘోర బస్సు ప్రమాదం.. ఆరుగురు మృతి - నలుగురి పరిస్థితి విషమం.. 17 మందికి గాయాలు**

**మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు.- తెలుగు రాష్ట్రాల సీఎంలు, మంత్రులు, ఎమ్మెల్యేల దిగ్భ్రాంతి.**






**సూర్యాపేట బ్యూరో, ఆగస్టు 26 (మీడియా టుడే):**
హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారి-65పై సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దొరకుంట శివారులో బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, రహదారి పక్కన ఆగి ఉన్న కంటైనర్ లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందగా, 17 మంది గాయపడ్డారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

**బస్సు ముందు భాగం ధ్వంసం :**
ప్రమాదం తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో చోటుచేసుకుంది. ఢీకొన్న తీవ్రతకు బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. కొంతమంది ప్రయాణికులు సీట్ల మధ్య ఇరుక్కుపోవడంతో పోలీసులు, అత్యవసర సిబ్బంది ప్రత్యేక సహాయక చర్యలు చేపట్టి వారిని బయటకు తీసుకొచ్చారు. క్షతగాత్రులను కోదాడ, ఖమ్మం, విజయవాడ ప్రాంతాల్లోని ఆసుపత్రులకు తరలించారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించే చర్యలు చేపట్టారు.

**మృతుల వివరాలు :**
ప్రమాదంలో మృతి చెందిన వారిని అధికారులు గుర్తించారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. వారిని విజయవాడ ప్రాంతానికి చెందిన వ్యాసారకు చిన్ని (32), బొల్లిపోగు మేరీ జోష్ణ (29), సూరారపు షకీనా (24), చెన్నకేశవల నాగేంద్రబాబు (30), పిడికిడి లక్ష్మి (35), కొండూరు భవాని (25) గా గుర్తించారు. వీరు హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు బస్సులో ప్రయాణిస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.

**ఘటనాస్థలికి కలెక్టర్, ఎస్పీ :**
ప్రమాద సమాచారం అందుకున్న సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహ ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాద తీవ్రతను పరిశీలించి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కోదాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, బాధితులకు సకాలంలో మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మృతదేహాలను కూడా పరిశీలించారు.ప్రమాదం అత్యంత విషాదకరమని కలెక్టర్, ఎస్పీ పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని, బాధిత కుటుంబాలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని తెలిపారు.


**తెలుగు రాష్ట్రాల సీఎంల దిగ్భ్రాంతి :**
కోదాడ దొరకుంట వద్ద జరిగిన ఘోర ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కూడా ప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలను తెలుసుకుని, తెలంగాణ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.

**మంత్రులు, ఎమ్మెల్యేల సంతాపం :**
తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి క్షతగాత్రులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు తెలుసుకున్నారు. తీవ్రంగా గాయపడిన వారికి అవసరమైన వైద్య సదుపాయాలు అందించాలని సూచించారు.ప్రమాదం కారణంగా జాతీయ రహదారి-65పై కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు, రెవెన్యూ, వైద్య, అత్యవసర సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బస్సు వేగం, డ్రైవర్ నిర్లక్ష్యం తదితర కోణాల్లో విచారణ కొనసాగుతోంది.





# యుగయుగాలలో లోక పాలనకై, ధర్మ సంస్థాపనకై విష్ణువు



**యాదాద్రి : హైదరాబాద్ మీడియా టాడే :ప్రతినిధి.**
యాదాద్రి లక్ష్మి హైగ్రీవ సన్నిధి వేద పాఠశాలలో కొలుఉతిరూన్నటువంటి లక్ష్మి హైగ్రీవా స్వామి వారి వార్షికమైనటివసంతి పంచగా దీక్ష తో ఏక కుందాత్మంగా శ్రీ హైగ్రీవా మహా యాగం జరుగుతుంది శ్రావణ పౌర్ణమి నాడు హైగ్రీవ జయంతి మహోత్సవం మహా గాయత్రీ అమ్మవారి జయంతి మహోత్సవం లను పురస్కరించుకొని చేతుర్వేద పారాయణలు దివ్య ప్రభాందా పురాణ హితీహాస పారాయణసలు మూల మంత్ర ముక్తి మంత్ర జపాలు జరుగుతూ స్వామి వారికీ శత ఘటభిషేకం ముహత్సవము తో ఈ కార్యక్రమం ముగుస్తుంది. ఈ కార్యక్రమం ప్రత్యేకంత విద్యార్థుల నాలుకపైన బీజక్ష రాలు లోకించమనేటటువంటి ఈ క్షేత్రం యొక్క ప్రత్యేకత, ఈ హైగ్రీవా స్వామి వారు సరస్వతి కి ముప్పై మూడు కోట్ల దేవతలకు గురు అవతారంగా అవతరించిన అవతారం ఈ అవతారం విశిష్టం చాలా గొప్పనైనాటువసంటి, చదువు సంస్కారం విద్యా అనుటటువంటి ఈ స్వామి దర్శించటం మాత్రమే కలుగుతాయి, ఈ ఆలయం యాదాద్రి లో యాదాద్రి వంగపల్లి మధ్యలో కొలువైనటువంటి ఉంది. అందరు భక్తులు అందరు విచ్చేసి స్వామి వారి కటాక్షం పొంది భోజనాలు స్వీకరించాలని. కోరారు నల్లందిగేల్ లక్ష్మి నరసింహ చార్యులు వ్యవస్థాపక మహాదాచార్యులు తెలియజేశారు.యాదాద్రి (యాదగిరిగుట్ట) సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీ హయగ్రీవ స్వామి ఆలయం విద్యకు, జ్ఞానానికి అధిపతిఅయిన హయగ్రీవునికి అంకితం చేయబడింది. ఈఆలయ విశేషాలు మరియు ప్రాముఖ్యతజ్ఞాన దేవుడు: హిందూ సంప్రదాయంలో లక్ష్మీహయగ్రీవుడు విష్ణువు యొక్క విజ్ఞాన అవతారం. ఈ స్వామిని ఆరాధిస్తే చదువులో రాణిస్తారని భక్తుల నమ్మకం.క్షేత్రం ప్రత్యేకత: యాదాద్రి ప్రధాన క్షేత్రానికి చేరువలో,వంగపల్లి వెళ్లే మార్గంలో ఈ ఆలయం ఉంది. ఇక్కడ ప్రశాంతమైన వాతావరణం ఉంటుంది. అక్షరాభ్యాసాలు: చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడానికి ఈ ఆలయం చాలా ప్రసిద్ధి చెందింది. ముఖ్యంగా శ్రవణ నక్షత్రం రోజులలో ఇక్కడ విశేష పూజలు జరుగుతాయి.వేద పాఠశాల: ఈ ఆలయ సన్నిధిలో వేద పాఠశాల కూడా కొనసాగుతోంది. ఇక్కడ వేద విద్యను అభ్యసింపజేస్తూ నిత్య పూజలు, గోసేవలు నిర్వహిస్తారు.

**విశేషం :**
అనేక అవతారాలను దాల్చాడు. అయితే తన భక్తుల కోసం విష్ణువు దాల్చిన అవతారల్లోకి ఒకటి 'హయగ్రీవావతారం' ప్రముఖమైనది. అన్ని రకాలైన అభ్యాసం మరియు జ్ఞానం ఆయనలో మూలం మరియు అతని నుండి ఉద్భవించాయి. శ్రీ హయగ్రీవుడి అవతారం శ్రీమన్నారాయణుని ఇతర అవతారాలన్నింటిలో అగ్రస్థానం ఇవ్వబడింది. ఈ అవతారం దుష్ట శిక్షణ, శిష్ట రక్షణతో పాటు సకల మానవాళికి అజ్ఞానమనే అంధకారం నుండి ఖీఇ జ్ఞాజ్యోతుల దిశగా తీసుకువెళుతుంది. హయగ్రీవుడు మానవాళికి జ్ఞానప్రదాతగా కొలవబడుతున్నాడు. ఈ స్వామి దివ్యరూపం కాస్త విచిత్రంగా వుంటుంది.హయము అనగా గుర్రము. హయశీర్షుడు అనగా గుర్రపు తల కలవాడు. తెల్లని తెలుపు మానవ శరీరం, గుర్రం (అశ్వము) యొక్క తల, నాలుగు చేతులు. శంఖము, చక్రము పై రెండు చేతులలో కలిగి యుండును. క్రింది కుడి వ్రేళ్ళు జ్ఞాన ముద్రలో అక్షరమాలను కలిగి ఉంటాయి. ఎడమ చేతిలో పుస్తకము ఉంటుంది. శ్రీమహావిష్ణువు ధరించిన అవతారాల్లో హయగ్రీవ అవతారం ఒకటి. ఈ అవతారంలో స్వామి వేదాలను ఉద్ధరించారు. బి అందువల్ల, వేదాలతోపాటు సమస్తమైన వాఙ్మయానికి, జ్ఞానానికి హయగ్రీవుడు అధిపతి అయ్యాడు. ఈ అవతారంలో స్వామి గుర్రం ముఖం, మానవ శరీరం కలిసిన రూపంలో దర్శనమిస్తాడు. స్వామి వామాంకం మీద లక్ష్మీదేవి ఆసీనురాలై ఉంటుంది. స్వామిది తెల్లటి శరీర ఛాయ. నాలుగు చేతుల్లో శంఖం, చక్రం, చిన్ముద్ర, పుస్తకాలను ధరించి భక్తులను అనుగ్రహిస్తూ ఉంటాడు.భగవంతుని ఇతర అన్ని అవతారాలలో భగవంతుడు కొన్ని ముఖ్యమైన సత్యాన్ని బోధించడం జరిగిందిఅయితే హయగ్రీవ అవతారంలో మాత్రమే సాధకుడు వేదాంత సత్యాలన్నింటినీ పూర్తిగా గ్రహించగలడు. హయవదననాటిదని చెబుతారు. అవతారం కృతయుగంమంది ఋషులు జ్ఞానాన్నియు గయుగాలుగా, చాలామరియు ఆధ్యాత్మిక పరిపూర్ణతను పొందడానికి భగవంతునియొక్క ఈ రూపాన్ని ధ్యానించారు అని మన పురాణాలలోవుంది. భాద్రపదనెలలో వచ్చే శ్రావణ పూర్ణిమ హయగ్రీవ స్వామి అవతరించిన రోజుగా మన పురాణాలలో చెప్పబడింది. ఉన్నత చదువు, లౌకిక విషయాలను అధ్యయనం ప్రారంభించినప్పుడు హయగ్రీవ స్వామిని తప్పక పూజించాలి. విద్యార్థులు హయగ్రీవ స్వామిని ప్రతి రోజు ద్యానించాలి. ఆ స్వామి యొక్క ధ్యాన శ్లోకం ఈ విధంగా వుంది.

**"జ్ఞానానంద మయం దేవం నిర్మల**
**స్పటికాకృతిమ్,**
**ఆధారాం సర్వవిద్యానాం హయగ్రీవ**
**ముపాస్మహే ॥**

జ్ఞానం, ఆనందం, మూర్తీభవించిన దైవస్వరూపం హయగ్రీవుడు. నిర్మలమైన స్పటికాకృతి కలిగి సర్వవిద్యలకు ఆధారభూతమైన విద్యాధిదేవత హయగ్రీవునకు నమస్కారరం. హయగ్రీవుడిని పూజించిన భక్తులకు విద్యనేఈ శ్లోకం వాస్తవానికి పంచరాత్ర ఆగమాలకు చెందినది కానీ ఇప్పుడు 13వ శతాబ్దానికి చెందిన కవి-తత్వవేత్త వేదాంత దేశిక యొక్క హయగ్రీవ స్తోత్రానికి ఉపసర్గగా ఉంది అని వివిధ గ్రంధాల ద్వారా తెలుస్తోంది.హయగ్రీవ అవతారం గురించి పలు పురాణ కథలు ప్రచారంలో వున్నాయి. మొదటిది :మధుకైటభులనే రాక్షసులు వేదాలను అపహరించి, పాతాళంలో దాచి పెడతారు. వేదాలు లేనిదే సృష్టికార్యం చేయలేనని బ్రహ్మదేవుడు విష్ణుమూర్తికి విన్నవించుకుంటాడు. వెంటనే, శ్రీమహావిష్ణువు హయగ్రీవ అవతారంలో పాతాళానికి వేదాలను రక్షించి, చేరి, మధుకైటభులను వధించి, బ్రహ్మదేవుడికి తిరిగి అప్పగిస్తాడు.ఇంకొక కథలో దానవులతో యుద్ధం చేసి అలసిన విష్ణువు అల్లెతాడు (నారితాడు) గడ్డం కింద ఉంచుకొని నిద్రపోతుంటాడు. దేవతల కోరిక మేరకు, శివుడు భ్రమర రూపం ధరించి, అల్లెతాటిని కొరుకుతాడు. చివాలున తెగిన రూపం ధరించి, అల్లెతాటిని కొరుకుతాడు. చివాలున తెగిన అల్లెతాటి వేగానికి విష్ణువు శిరస్సు శరీరం నుంచి వేరుపడుతుంది. విచారించిన దేవతలు, గుర్రపు తల తీసుకువచ్చి, విష్ణువుకు అతికించి, ఆయనను పునర్జీవితుడిని చేస్తారు.మరొక కథలో పూర్వం గుర్రపు తల ఉన్న ఓ రాక్షసుడు ఉండేవాడు. తనలాగే గుర్రపు తల ఉన్న వ్యక్తి చేతిలోనే తనకు మరణం ఉండాలన్న వరం ఆ రాక్షసునికి ఉంది. దాంతో అతన్ని సంహరించేందుకు విష్ణుమూర్తి హయగ్రీవ అవతారాన్ని ఎత్తినట్లు తెలుస్తుంది. హయగ్రీవుని ఆరాధించడం వలన జ్ఞానము, విజయం లభిస్తాయన్నది పెద్దల మాట.హయగ్రీవుడు సకల దేవతాస్వరూపం అని కూడా వేదాలు చెబుతున్నాయి. ఆ స్వామి కృప వలనే ఈ లోకానికి లలితా సహస్రనామం, దుర్గా త్రిశతి మొదలైన శ్లోక సంపుటి అందాయి.సాక్షాత్తు హయగ్రీవస్వామి అగస్త్య మహర్షికి శక్తి ఉపాసనా రహస్యాలను బోధించినట్లు బ్రహ్మాండ పురాణంలో ఉంది. ఆధ్యాత్మిక ప్రపంచంలో అత్యంత ప్రాచుర్యం పొందిన లలితా సహస్రనామాలు హయగ్రీవుడి వల్లే లోకంలో వ్యాప్తిచెందాయి.



మీడియా టుడే

గురువారం, ఆగస్టు 27, 2026

## రాయికల్ లో రక్షాబంధన్ వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 26:**
దేశ రక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహకార్యవాహ్ ప్రముఖ్ తిరుమల్ జీ అన్నారు. రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా పాల్గొన్న తిరుమల్ జీ మాట్లాడుతూ దేశ ఔన్నత్యం, అభివృద్ధి కోసం ప్రతి భారతీయుడు తన బాధ్యతను గుర్తించి పనిచేయాలని పిలుపునిచ్చారు. భారతీయ సమాజం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని, దేశ భవిష్యత్తు కోసం ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. భారతదేశంలోని ఆరు లక్షల గ్రామాల్లో నిత్య శాఖలు నిర్వహించే లక్ష్యంతో ముందుకు సాగాలని తెలిపారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 4 వరకు ప్రతి గ్రామంలో శాఖ కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేయాలని స్వయంసేవకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వయంసేవకులు, విద్యార్థులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్ రైతు సహకార సంఘం అధ్యక్షుడిగా సంగెపు తిరుపతిరెడ్డి ఘన విజయం

### ప్రత్యర్థిపై 262 ఓట్ల భారీ మెజారిటీతో విజయం



**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 26, గాండీ వం:** జగిత్యాల మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో నిర్వహించిన లక్ష్మీపూర్ రైతు పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్ష ఎన్నికల్లో సంగెపు తిరుపతిరెడ్డి ఘన విజయం సాధించారు. తిరుపతిరెడ్డికి 366 ఓట్లు రాగా, ఆయన సమీప ప్రత్యర్థి ఎడమల మల్లారెడ్డికి 104 ఓట్లు లభించాయి. దీంతో తిరుపతిరెడ్డి 262 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు.తిరుపతిరెడ్డిని రైతులు భారీ మెజారిటీతో అధ్యక్షుడిగా ఎన్నుకోవడంతో ఆయన అనుచరులు, మద్దతుదారులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల అనంతరం నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.ఈ ఎన్నికల్లో డైరెక్టర్లుగా పన్నాల జీవన్‌రెడ్డి, ఏనుగు నడిపి లక్ష్మారెడ్డి, తీపిరెడ్డి బాపురెడ్డి, ఎడమల జలంధర్‌రెడ్డి, అత్తిని లింగన్న, లక్కం పవన్, గర్వంద చిన్న గంగయ్య, అరిగెల విజయ్‌కుమార్, గోస్కుల మహేష్‌బాబు, మేడిపల్లి లక్ష్మారెడ్డి, మిల్కూరి గంగయ్య, జవ్వాజి గంగాధర్ ఎన్నికయ్యారు.రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధి, రైతులకు మెరుగైన సేవలు అందించే దిశగా నూతన పాలకవర్గం సమష్టిగా కృషి చేయాలని గ్రామ రైతులు ఆకాంక్షించారు.

## అంధకారంలో ఆఖరి మజిలీ



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 26:**
రాయికల్ పట్టణ అభివృద్ధికి కోట్ల రుపాయల నిధులు మంజూరు అవుతున్న స్మశాన వాటికలో విద్యుత్ దీపాలు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తుంది. పట్టణానికి చెందిన సింగు నరేందర్ బుధవారం మృతి చెందాడు. అంతిమ యాత్రకు రాత్రి కావడంతో స్మశాన వాటికలో విద్యుత్ దీపాలు లేక పోవడంతో ట్రాక్టర్ హెడ్ లైట్ల వెలుగులో ఇబ్బందులు పడుకుంటూ దహన సంస్కారాలను పూర్తిచేశారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి విద్యుత్ దీపాల సమస్య లేకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## మొబైల్ ఇంట్లోనే.. యువతి మిస్సింగ్!

**నిశ్చితార్థం జరిగిన నెలన్నరకే అదృశ్యం**

**విద్యా సర్టిఫికెట్లు సైతం మాయం.. కుటుంబంలో ఆందోళన**

**యువకుడిపై అనుమానం.. సంజన ఆచూకీపై ఉత్కంఠ**



**ఉప్పల్, ఆగస్టు 26 (మీడియా టుడే మేడ్చల్ బ్యూరో):** రామంతాపూర్‌కు చెందిన 18 ఏళ్ల విద్యార్థిని మేకల సంజన అదృశ్యమైన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. జూన్ 28న ఇంటి నుంచి వెళ్లిన ఆమె తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు.ఫిర్యాదు వివరాల ప్రకారం.. ఉదయం 9 గంటలకు పనికి వెళ్లే సమయంలో సంజనను పక్క వీధిలో నివసించే తోడికోడలు మమత అలియాస్ చిట్టి ఇంటి వద్ద ఉంచి వెళ్లారు. ఉదయం 11.30 గంటలకు పై అంతస్తుకు వెళ్లి మాట్లాడి వస్తానని చెప్పి వెళ్లిన సంజన తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆమె కోసం గాలించారు.సంజన మొబైల్‌కు ఫోన్ చేయగా స్పందించకపోగా, ఆమె ఫోన్ ఇంట్లోనే లభించింది. అయితే విద్యా సర్టిఫికెట్లు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొంది. స్నేహితులు, బంధువుల ఇళ్లతో పాటు పలు ప్రాంతాల్లో గాలించినా ఆమె ఆచూకీ లభించలేదు.సుమారు నెలన్నర క్రితం మల్లేష్ అనే వ్యక్తితో సంజనకు నిశ్చితార్థం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రామంతాపూర్‌కు చెందిన 19 ఏళ్ల సూర్యవంశి సుక్షాంత్‌పై అనుమానం ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి యువతి ఆచూకీ కోసం అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# "గమ్యం విజయవాడ.. మృత్యువు దొరకుంట"

**కోదాడ వద్ద ఘోర బస్సు ప్రమాదం.. ఆరుగురు మృతి- నలుగురి పరిస్థితి విషమం.. 17 మందికి గాయాలు.**

**మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు.- తెలుగు రాష్ట్రాల సీఎంలు, మంత్రులు, ఎమ్మెల్యేల దిగ్భ్రాంతి.**












**సూర్యాపేట బ్యూరో, ఆగస్టు 26 (మీడియా టుడే):** హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారి-65పై సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దొరకుంట శివారులో బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, రహదారి పక్కన ఆగి ఉన్న కంటైనర్ లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందగా, 17 మంది గాయపడ్డారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

**బస్సు ముందు భాగం ధ్వంసం :**
ప్రమాదం తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో చోటుచేసుకుంది. ఢీకొన్న తీవ్రతకు బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. కొంతమంది ప్రయాణికులు సీట్ల మధ్య ఇరుక్కుపోవడంతో పోలీసులు, అత్యవసర సిబ్బంది ప్రత్యేక సహాయక చర్యలు చేపట్టి వారిని బయటకు తీసుకొచ్చారు. క్షతగాత్రులను కోదాడ, ఖమ్మం, విజయవాడ ప్రాంతాల్లోని ఆసుపత్రులకు తరలించారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించే చర్యలు చేపట్టారు.

**మృతుల వివరాలు :**
ప్రమాదంలో మృతి చెందిన వారిని అధికారులు గుర్తించారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. వారిని విజయవాడ ప్రాంతానికి చెందిన వ్యాసారకు చిన్ని (32), బొల్లిపోగు మేరీ జోష్ణ (29), సూరారపు షకీనా (24), చెన్నకేశవల నాగేంద్రబాబు (30), పిడికిడి లక్ష్మి (35), కొండూరు భవాని (25) గా గుర్తించారు. వీరు హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు బస్సులో ప్రయాణిస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.

**ఘటనాస్థలికి కలెక్టర్, ఎస్పీ :**
ప్రమాద సమాచారం అందుకున్న సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహ ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాద తీవ్రతను పరిశీలించి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కోదాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, బాధితులకు సకాలంలో మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మృతదేహాలను కూడా పరిశీలించారు.ప్రమాదం అత్యంత విషాదకరమని కలెక్టర్, ఎస్పీ పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని, బాధిత కుటుంబాలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని తెలిపారు.

**తెలుగు రాష్ట్రాల సీఎంల దిగ్భ్రాంతి :**
కోదాడ దొరకుంట వద్ద జరిగిన ఘోర ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కూడా ప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలను తెలుసుకుని, తెలంగాణ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.

**మంత్రులు, ఎమ్మెల్యేల సంతాపం :**
తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి క్షతగాత్రులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు తెలుసుకున్నారు. తీవ్రంగా గాయపడిన వారికి అవసరమైన వైద్య సదుపాయాలు అందించాలని సూచించారు.ప్రమాదం కారణంగా జాతీయ రహదారి-65పై కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు, రెవెన్యూ, వైద్య, అత్యవసర సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బస్సు వేగం, డ్రైవర్ నిర్లక్ష్యం తదితర కోణాల్లో విచారణ కొనసాగుతోంది.










Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103